తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 | సంచిక :364 | హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి | 21 శనివారం జూన్ 2025 | పేజీలు : 12 | వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

## సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

ఇంకా విడుదల కాని రూ. 1,161 కోట్లు బోనస్ మొత్తం

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



మిగతా 7 లో

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట

**హైదరాబాద్,జూన్ 20(తెలుగు - వెలుగు):**

రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలోనే మిగిలిన కేసులు కొట్టివేయాలని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు.

## పోలవరంతో భద్రాచలం మునక

- రాముడు తెలంగాణలో..భూములు ఏపిలో - ఏపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి - తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్



మిగతా 2 లో

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

ఇంగ్లీష్ ఒక వారధిలాంటి భాష మాత్రమే

అమిత్ షా వ్ఆయఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



మిగతా 7 లో



## అంధ విద్యార్థుల గీతాలాపన

భావోద్వేగంతో కంటతడి పెట్టిన రాష్ట్రపతి ముర్ము

మిగతా 2 లో

మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా

## అడ్డుకోవాలి

మిగతా 2 లో

- బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం - 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా - ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం - 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం - పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం - బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు



## బనకచర్లపై ఏపి సిఎంతో చర్చలకు సిద్ధం

- జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం - ఏపితో కలిసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం - ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు - 23న కేబినెట్‌లో చర్చించి ఏపిని చర్చలకు ఆహ్వానిస్తాం - బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు - ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు - ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి



మిగతా 2 లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## ఆరోగ్య ప్రదాయిని యోగా !

నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్య ప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్దతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళు ్లగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్ధం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్ధమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వఛ్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళు తుంది. అందుకే విధిగా అంతా యోగాను అలవాటు చేసుకుంటే ఉత్తమమైన జీవన విధానం అలవడుతుంది.

మొదటి పేజీ తరువాయి

# అంధ విద్యార్ధుల గీతాలాపన

**డెహ్రాడూన్,జూన్20 (తెలుగు - వెలుగు):**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి తన 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్‌ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యారని చెప్పారు. 'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు.పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్లే ఒకనాటి నిశ్చయంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్‌ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి

ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. బీహార్ స్వాతంత్య్ర సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్దిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్దిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూన్20 (తెలుగు - వెలుగు):**

బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016-2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# పోలవరంతో భద్రాచలం మునక

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,జూన్20 (తెలుగు - వెలుగు)**

: పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీ గూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తా మన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

# మనిషి జీవన శైలి, విధానం మారేందుకు ప్రధాన సాధనం యోగా: ఎమ్మెల్యే నల్లమిల్లి,

## నిత్య జీవనంలో యోగాను ఒక భాగం చేసే ఉద్దేశం: డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, విజయనగరం):**

ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసింది భారతదేశమని,మనిషి జీవనశైలి, విధానం మారాలంటే ప్రధాన సాధనం యోగ అని యోగాంధ్ర గజపతినగరం నియోజకవర్గ యోగాంధ్ర పరిశీలకులు,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, విజయనగరం టిడిపి అధ్యక్షులు,డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం నేడు (శనివారం) విశాఖపట్నంలో తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమం పై గంట్యాడ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ యోగ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిత్య జీవనంలో ఒక భాగం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది యోగా దినోత్సవం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. గిన్నిస్ బుక్ లో స్థానం పొందే విధంగా సుమారు 5 లక్షల మందితో విశాఖపట్నంలో సుమారు 26 కిలోమీటర్ల పొడవున యోగాసనాలు వేయనున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. దీంతో ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు గుర్తింపు లభిస్తుందని నల్లమిల్లి చెప్పారు. కార్యక్రమానికి తరలివస్తున్న ప్రజలు, విద్యార్థుల జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. 73 ముస్లిం దేశాల్లో కూడా యోగాను ఆచరిస్తున్నారంటే దీని విశిష్టత అర్థం చేసుకోవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాల మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, రాష్ట్ర కొప్పు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్, ఎంపీడీవో రమణమూర్తి తదితరులు ఉన్నారు.





# శ్రమకు విలువేది.. ప్రాణాలు అంటే లెక్కేది..?

**చిల్కమర్రి గ్రామ పరిధిలో బ్యాటరీ పరిశ్రమలో కార్మికుడు దుర్మరణం**

**వెల్డింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు పైనుంచి పడి దుర్మరణం..**

**స్థానిక వివో ఆసుపత్రిలో మృతదేహం..**

**చూడడానికి కూడా రాని పరిశ్రమ యాజమాన్యం..**

**కార్మిక సంఘాలు ప్రకటనలకే పరిమితం..**

**అధికారుల చర్యలు శూన్యం..**

**చనిపోయినప్పుడే నాయకుల ఆర్భాటం..**

**చితుకుతున్న కార్మికుల బతుకులకు నో గ్యారెంటీ..**

ఎక్కడికి నుంచో పొట్ట చేత పట్టుకొని వస్తారు.. తమ బతుకు తెరువు కోసం నిత్యం యంత్రాలతో పోరాడుతారు.. ప్రమాద భరితమైన వాతావరణంలో, కాలుష్యం నడుమ కాలం వెళ్లదీస్తుంటారు.. వీళ్ళ బ్రతుకులకు గ్యారెంటీ లేదు.. పాలకులు, అధికారులు, కార్మికుల తీరు చూస్తుంటే భవిష్యత్తులోనూ ఈ గ్యారెంటీ ఉంటుందన్న నమ్మకం లేదు. చితికి పోతున్న కార్మికుల బతుకులకు మరో ఉదాహరణ ఫరూక్ నగర్ మండలంలోని చిల్కమర్రి గ్రామ సమీపంలో గల ఓ బ్యాటరీ పరిశ్రమలో జరిగిన ప్రమాదం. ప్రమాదపు వివరాల్లోకి వెళితే..

### ఇదీ ఘటన..

శంషాబాద్ మండలం ఉటుపల్లి గ్రామానికి చెందిన అల్వాల్ రెడ్డి (51) ఫరూక్ నగర్ మండలంలోని చిల్కమర్రి గ్రామ సమీపంలో గల ఓ బ్యాటరీ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. శుక్రవారం వెల్డింగ్ పై భాగంలో వెల్డింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి దుర్మరణం పాలయ్యాడు. మొదట తీవ్రంగా గాయపడిన అతన్ని షాద్ నగర్ పట్టణంలోని వివో ప్రైవేటు ఆసుపత్రికి అక్కడి సిబ్బంది తీసుకురాగా అక్కడ చికిత్స అందేలోపే అతను కన్నుమూశాడు. మరణించిన అతని మృతదేహాన్ని కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్ సంవత్సరం తెలుసుకొని వెంటనే సందర్శించాడు. కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని అతని డిమాండ్ చేశారు.



### ఏం జరుగుతుంది ఇక్కడ..

ఈ పరిశ్రమల నిర్వహణ, వాటి తత్వమే అసలు బోధపడనిదిగా మారిపోయింది. పరిశ్రమలు ఎలాంటి కార్మిక భద్రత చర్యలు పాటించకపోతుండడంతో తరచూ ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి. గత ఏడాది ఇదే మండలంలోని చింత కూడా పరిధిలోని సౌత్ గ్లాస్ పరిశ్రమలో జరిగిన పేలుళ్లలో ఐదు మంది కార్మికులు అక్కడికక్కడే మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. అంతకుముందు కూడా ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి. పరిశ్రమలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏసీ గదులకే పరిమితమవుతున్నారు. కనీసం పరిశ్రమలను పరిశీలించేందుకు కూడా వెళ్లడం లేదు. దీనితో ఇలాంటి సంఘటనలు ఆది అంతం లేకుండా జరుగుతూనే ఉన్నాయి.

### ఆర్భాటపు బృందాలు..

ఇక నియోజకవర్గ పరిధిలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు కేవలం ఆర్భాట బృందాలుగా కనిపిస్తారు. సంఘటన జరిగినప్పుడు వచ్చి హడావిడి చేయడం, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం, తమకు జరగాల్సిన న్యాయం జరగానే సైలెంట్ గా పక్కకు తప్పుకోవడం ఇక్కడ తరచూ కనిపించే దృశ్యం. ఆ తర్వాత మళ్లీ అంతా యథాతనం. అదే కాలుష్యపు కోరల్లో, అదే ప్రమాదాల వలయంలో జగన్నాథ రథచక్రాలను నడిపిస్తూ నేలకు రాలిపోయే కార్మికులు ఎందరో. చివరికి వారి కష్టాలను, ప్రాణాలను కూడా తమ ఆర్థిక అవసరాల కోసం ఉపయోగించుకోవడం ఆనవాయితీగా మారింది. కేవలం వాళ్లను మాత్రమే అంటే అది తప్పు అవుతుందేమో.. ఎందుకంటే కొందరు పాత్రికేయ బృందాలు, యూట్యూబర్లు కూడా చేసే పని ఇదే. మరి శవాలపై వ్యాపారం చేసే ఈ ధోరణి ఎప్పుడు మారుతుందో.. కష్టపడే కార్మికులకు ఎప్పుడు న్యాయం జరుగుతుందో.. ఆ దేవుడికే తెలియాలి. ప్రస్తుతం కార్మికుడు అల్వాల్ రెడ్డి మృతదేహాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కంపెనీ యాజమాన్యం తీరుపై మండిపడుతున్న కార్మిక సంఘం నాయకులు తదితరులు శవాన్ని కంపెనీ ముందు పెట్టి ఆందోళన చేసేందుకు ఉపక్రమిస్తున్నారు..

# “యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్”

**తనువును ,మనస్సును ఆత్మను ఏకం చేసే ఒకే సాధనం యోగ**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బి స్టేడియంలో యోగ కార్యక్రమము**

**కార్యక్రమానికి హాజరైన బిజెపి నాయకులు అందే బాబయ్య**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒక రోజు కౌంట్‌డౌను కార్యక్రమములో ముఖ్య అతిధులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తదితర ముఖ్య నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్యలు పాల్గొన్నారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, యోగ సంస్థలు, పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు, మహిళలు కళాకారులూ బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యోగా.. మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందని, యోగాసనాల ప్రాధాన్యతని బట్టి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయ్యాక వారి విజ్ఞప్తి కారణముగా ఐక్య రాజ్య సమితి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ప్రకటించారని అన్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవంగా దాదాపు 186 దేశాలు అధికారికంగా నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఇప్పుడు యోగ అంతర్ జాతీయం ఐపోఇంది అదేవిదంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం “యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్” అనే థీమ్ తో 2025లో మోడీ నేతృత్వంలో కొనసాగుతుందని అన్నారు. శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పని చేస్తుందని అన్నారు. యోగ ద్వారా ప్రపంచానికి మన భారతీయ సంస్కృతి గొప్పతనం తెలుస్తుందని అన్నారు. యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా అందరికీ ఉపయోగ పడుతుందని, దీని ద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక స్థితి,భౌతికంగానే కాకుండా మానసికమైన వివత్వం లభిస్తుందని అన్నారు. అదేవిదంగా 21న యోగ దినోత్సవాన్ని మన షాద్ నగర్ పట్టణం లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం లో అందరూ పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నుండి పతాంజలి యోగా సమితి సభ్యులు యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్, మల్చలం మురళి,ప్రశాంత్ ముదిరాజ్, హరి భూషణ్, సత్యనారాయణ, జె నర్సింహా, మంగలి రమేష్, సాయి గణేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.. %ఖూ



# ఆయిల్ పామ్ సాగు లాభాలు బాగు

**తెలుగు వెలుగు(ఏ ర్గట్ల మండలం)**

ఎయిర్ గట్ల మండలం నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో అయిల్ పామ్ సాగు విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వానాకాలం ఆరంభమైన నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా రైతులను ఆయిల్ పామ్ సాగువైపు మళ్లించేందుకు అవగాహన కలిపిస్తుంది ఇందులో భాగంగా జిల్లా ఉద్యాన శాఖ, ప్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ వారు సంయుక్తంగా మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఏర్గట్ల మండలంలోని గుమ్మిరియల్ గ్రామంలో రైతు సోమ రాజారెడ్డి నాలుగు ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమానికి కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నర్సయ్యా, డైరెక్టర్ లింగ రెడ్డి, తడ్లరంపూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కోసం రైతుకి ప్రభుత్వం నుండి సబ్సిడీ లో మొక్కలు అలాగే డ్రిప్ పరికరాలు అందిస్తున్నారని అంతే కాకుండా ఆయిల్ పామ్ నాటుకున్న రైతులకు పంట యాజమాన్యం మరియు అంతర పంట నిర్వహణ కోసం ఎకరానికి 4,200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు 16,800 రూపాయలు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలోకి ప్రభుత్వం జమ చేస్తుందని వివరించారు. ప్రతి రైతు అపోహలు మానుకొని విరివిగా ఆయిల్ పామ్ సాగు చేయాలని ఆయన ఆకాంక్షించారు. తర్వాత డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ మాట్లాడుతూ మండలంలో 2022 సంవత్సరం నాటుకున్న ఆయిల్ పామ్ పంటకు గెలల కోత మొదలయిందని ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కోసిన పంట ఆశాజనకంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సబ్సిడీ స్కీమ్ ఈ సంవత్సరంతో అయిపోతుందని వచ్చే సంవత్సరం నుండి కొత్తగా పంట పెట్టుకొనే రైతులకి సబ్సిడీ రూపంలో మొక్కలు, డ్రిప్ పరికరాలు, నిర్వహణ ఖర్చులు ఇవ్వకపోవచ్చు అని కావున రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, విస్తరణ అధికారి సాయి సచిన్, రైతులు సోమ దేవరెడ్డి రాజారెడ్డి, లింగారెడ్డి, సంజీవ్ యాదవ్, అనిల్ రెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# అనపర్తిలో ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర: ఎంపిడివో రామకృష్ణారెడ్డి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని అనపర్తి ఎంపిడివో మండ రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం అనపర్తి ఎంపీడీవో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్థానిక పంచాయతీ కార్యాల యం వద్ద యోగాంధ్రా నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. శనివారం ఉదయం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు, ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు యోగాంధ్రాలో పాల్గొంటారని ఎంపిడివో రామకృష్ణారెడ్డి చెప్పారు.



# షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణం కోసం...

## - అమ్మ ఫార్మసీ గ్రూప్ తరుపున రూ. 51,000 విరాళం -

## మెడికల్ షాపుల యాజమాన్యంకు అండగా అసోసియేషన్

షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి అమ్మ ఫార్మసీ గ్రూప్ ద్వారా మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ సమన్వయకర్త కోస్గి యశ్వంత్ గౌడ్ కు అమ్మ ఫార్మసీ వెలిజర్ల అమ్మ ఫార్మసీ కమ్మదనం, అమ్మ ఫార్మసీ సలార్పూర్, అమ్మ ఫార్మసీ కోడిచర్ల బ్రాంచ్ ల ద్వారా వారికి రూ .51000 (యభై ఒక్క వేల రూపాయలు) విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఫార్మసీ యాజమాన్యం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెడికల్ అసోసియేషన్ ద్వారా సూచనలు పాటించి వారి యొక్క సలహాల ద్వారా భవిష్యత్తులో ఎంతో మంచి సేవలు అందించి అదేవిధంగా పేద ప్రజలకు అందుబాటులో అమ్మ ఫార్మసీ ద్వారా అత్యంత తక్కువ ధరలకు మందులు అందజేస్తామని అదేవిధంగా షాద్ నగర్ మెడికల్ అసోసియేషన్ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అసోసియేషన్ మెంబర్స్ నీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఫార్మసీ ఫౌండర్ మెంబెర్స్ తుప్పరి కుమార్ (ఫార్మసిస్ట్) మరియు తుప్పరి నరేష్ (అసిస్టెంట్ ఫార్మసిస్ట్), కావలి మల్లేష్ (రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్) తదితరులు పాల్గొన్నారు.. %ఖూ



# ఈ దసరా బుల్లోడు.. అయ్యాడు ప్రేమనగర్ సోగ్గాడు..

పంచ కట్టు అందే బాబయ్య ప్యాంటు, షర్టు తొడిగిన వేళ..

మారిన వేషధారణ చూసి అవాక్కైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

యూత్ స్టైల్ లో అదరగొడుతున్న అందరి బాబన్న..

అందె బాబయ్య.. ఈ పేరు వినగానే గుర్తొచ్చేది చక్కనైన పల్లెటూరు పంచ కట్టు.. తెలుగు సంప్రదాయం ఉట్టిపడే వస్త్రధారణతో కూడిన బొట్టు.. చూడ్డానికి తెల్లటి వస్త్రాలతో అలనాటి దసరా బుల్లోడులా కనిపించే బాబన్న ఒక్కసారిగా స్టైల్ మార్చాడు. ప్రేమనగర్ సోగ్గాడు అక్కినేనిలా తయారయ్యారు.. కుర్రాళ్ళ తరహాలో జీన్స్ ,టీ షర్టు వేసి కొత్త లుక్ తో అదరగొడుతున్నాడు. రాజకీయాల్లో ఎన్నో సంవత్సరాలు గడిపిన ఈ అనుభవశాలి కుర్రాళ్ళతో పోటీ పడాల్సి వస్తున్న తరుణంలో ఇలా కుర్రాడిగా మారిపోయాడని అతని సన్నిహితులు కామెంట్ చేస్తున్నారు. మరోవైపు ఓ కార్యక్రమంలో అందే బాబయ్యను ఈ వేషధారణలో చూసిన కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి కూడా ఒక్కసారిగా అవాక్కయ్యారు ఎప్పుడు పంచకట్టులో అదరగొట్టే బాబయ్య ఒక్కసారిగా ప్యాంటు షర్టు లుక్ కనిపించడం చూసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వారెవ్వా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ప్యాంటు వైపు చూశారు. యోగా దినోత్సవ సందర్భంగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ఏది ఏమైనా అందె బాబన్న అందరి బాబన్న.. స్టైల్ అదుర్స్.







# మీరే భారతి ప్రాణాలు.. జాతి చేతిలో బాణాలు..

- మీ కోసమే కళాశాల భవనం నిర్మాణం.. - మీ ఫలితాలతోనే నా సహకారానికి సార్థకత.. - ఇంటర్మీడియట్ విద్యార్థులతో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ - అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం.. - అందరు విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

భారత వనికి మీరే ప్రాణాలు.. మీరు అనుకుంటే సాధించగలరు అద్భుతమైన ఫలితాలు.. చక్కగా చదవండి.. భవితవ్యం వైపు ఎదగండి.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన ఆయన విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు బాగా చదివి ఉన్నతికి ఎదగాలని ఉద్దేశంతోనే విరాళాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని అత్యధునిక వసతులతో నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజన వసతిని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చిన సహకరించేందుకు తాను సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రభుత్వం కూడా విద్యార్థులను ప్రోత్సహించే దిశగా విద్యారంగాన్ని దినదినాభివృద్ధి చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కొందుర్గులో ఏకీకృత పాఠశాల వంటి కార్యక్రమాల ద్వారా విద్యాభివృద్ధి పురోగతివైపు నడుస్తుందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఇబ్రహీం, ముబారక్, మంగులాల్ నాయక్, మానపాటి ప్రదీప్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ విద్యార్థులు భేష్..

ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఈసారి ఎప్పుడూ లేనంతగా మంచి ఫలితాలు రాగా వీరిలో పదిమంది విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా 90 శాతానికి పైగా మార్కులను సాధించి భేష్ అనిపించారు. ఆయా విద్యార్థులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సత్కరించారు. బైపిసి విద్యార్థి ఆయేషా బేగం 430/440 మార్కులతో 98 శాతం గ్రేడ్ సాధించగా, ఎంపీసీ విద్యార్థి శ్రావణి 452/470 మార్కులతో 96% గ్రేడ్ సాధించింది. ఇక హెచ్ ఈసీ విద్యార్థి శిరీష 477/500తో 95%, సీఈసీ విద్యార్థి శివరామకృష్ణ 468/500తో 94 శాతం, సీసీ విద్యార్థి రహాని పర్వీన్ 458/500 మార్కులతో 92 శాతం ఫలితాలను సాధించారు. ఇక ఒకేషనల్ కోర్సులకు చెందిన విద్యార్థులలో మానస 493/500 99 శాతం, నికిత 480/500 96%, శృతి 475/500 95%, శైలజ 471/500 తో 94%, రజిత 467/500 తో 93% మార్కులను సాధించారు. వీరందరిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే ఇదే విధంగా భవిష్యత్తు వైపు మేధస్సుతో అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు సయ్యద్ సాదిక్, మహమ్మద్ ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, జాజాల చంద్రశేఖర్, రాయికల్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, కేశంపేట మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, మానపాటి ప్రదీప్ కుమార్, కళాశాల లెక్చరర్లు జ్ఞానేశ్వరరావు, ఉమారాణి తిరుపతి శ్రీదేవి అరుంధతి జ్యోతి కిరణ్ రెడ్డి రాఘవేందర్ మల్లేశం రాంజీ భాస్కర్ గౌడ్ కిషోర్ కుమార్ శ్వేత చిరంజీవి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.. %ఖా



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అవార్డు గ్రహీత డాక్టర్ మిరియాల

వెంకటరమణను సన్మానించిన ఎమ్మెల్యే

పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లు ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మిర్యాల వెంకటరమణ ఇటీవల ఉత్తమ డాక్టర్ గా అవార్డు అందుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, సుదర్శన్ గౌడ్, మహమ్మద్ ఇబ్రహీం తదితరులు డాక్టర్ మిర్యాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు చేస్తున్న మేలైన సామాజిక సేవలను గుర్తించడం శుభపరిణామన్నారు. దీంతో వైద్యులకు మరింత బాధ్యత పెరిగిందని, ప్రతీ రోగి డాక్టర్లను దేవుళ్లుగా భావించి వైద్యం కోసం వస్తుంటారని, అలాంటి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య వృత్తికి వన్నె తీసుకురావాలని కోరారు. డాక్టర్ ను సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అగనూరు బస్సు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పార్లమెంటరీ నాయకులు పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. %ఖా



# జూలై 5, 6 తేదీలలో జరుగు బికేఎంయు జిల్లా మాసభల కరపత్రం విడుదల

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా మహాసభలను జూలై 5 6 తేదీలలో జరపతలపెట్టాము జయప్రదం చేయగలరని సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జే అంజయ్య బుద్ధుల జంగయ్యలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మా సభలకు సంబంధించిన కరపత్రాన్ని బ్లాక్ ఆఫీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు విడుదల చేశి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా హైదరాబాదుకు కూతబెట్టి దూరంలో ఉన్నదని కానీ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన గ్రామీణ ప్రాంత పేద ప్రజల బ్రతుకులు మాత్రం మారడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు పట్టణీకరణ నేపథ్యంలో షాద్ నగర్ చేవెళ్ల శంషాబాద్ ఇబ్రహీంపట్నం పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని గ్రామాలన్నిటిని కూడా మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకు వస్తున్నారు కానీ మున్సిపాలిలో కలిసిన గ్రామాలలో ఉపాధి లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు మున్సిపాలిటీలలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు గ్రామాలలో రోజురోజుకు వ్యవసాయం తగ్గుముఖం పడుతుందని ముఖ్యంగా పట్టణ ప్రాంతాల చుట్టూరా వేలాది ఎకరాలను వెంచర్లు చేసి ప్లాట్లు పామ్ హౌజ్ లఅభివృద్ధి జరుగుతున్న ఆ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని గ్రామాలలో పొలాలు అమ్ముకున్న సన్నా చిన్నకారు రైతులు వ్యవసాయ కార్మికులు పట్టణాలలో కొంతమేర ఇండ్లు కట్టుకున్న పనులు దొరకక దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారని అందుకని పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనులు ప్రారంభించి అందరికి ఉపాధి కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ సందర్భంగా ఫరూక్నగర్ బి కే ఎం యు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ఎం రాములు ప్రధాన కార్యదర్శిగా కె రాజు నాయక్ ఉపాధ్యక్షులుగా జి జంగయ్య పి శంకర్ కార్యదర్శులుగా కే రాములు గౌడ్ చి చెన్నయ్య కోశాధికారిగా పైకి రమేష్ తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు స్వరూప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.. %ఖా



# రామేశ్వరంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సిఎం నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినం వేడుకలను టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కిని నర్సింహులు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రామేశ్వరం దేవాలయంలో అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుమార్ గౌడ్, మహిపాల్ రెడ్డి, వెంకటేశ్, ఆనంద్, అనంతయ్య, బాబు నాయక్, యాదయ్య, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.. %ఖా



# మూడుసార్లు గెలిచారు 30 చెరువులు కబ్జా చేశారు మండిపడ్డ కోలను హనుమంత్ రెడ్డి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

మూడు సార్లు గెలిచాడు, ముప్పై చెరువు, కుంటలని కబ్జా చేశాడు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అని మండిపడ్డారు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి. సూరారం లోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు కొందరు రెడ్డిని కలిసి సమస్యను విన్నవించుకోగా... ఇవ్వాల కాలనీల్లో పర్యటించిన ఆయన స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడింది అన్నారు.సర్వే నెంబర్.21లో ఉన్న కొత్త కుంట చెరువు ను కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మట్టి పోసి,పూడ్చి చెరువును కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనీ పలు చెరువు లను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమలకు పాల్పడ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని,ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.బైట్:కోలన్ హనుమంత్ రెడ్డి(కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి మరియు , శ్రీ రామ్ నగర్ మరియు కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
21 శనివారం జూన్ 2025

# మున్సిపల్ అభివృద్ధి పథంలో సాగుదాం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్








రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 9 వార్డులో మున్సిపల్ సాధారణ నిధులు లతో రాజీవ్ నగర్ కాలనీ ,వెంకట్ రమణ కాలనీ లో పార్క్ అభివృద్ధి పనులు భూమి పూజ చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నిత్య జీవితానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనే మా ప్రధాన ధ్యేయం. ఎం ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం పక్కా సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మిస్తున్నాం. అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ లేదు. ఇది మా ప్రామాణికతకు నిదర్శనం అని వివరించారు.ప్రతి వార్డు లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గం చూపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాలనీ ఇంచార్జీ మాధువలు యాదవ్, మాజీ కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి,నేతలు అగ్గనూర్ బస్వ%శీ%,రఘు నాయక్ ఇబ్రహీం,చంద్ర శేఖర్, ఖదీర్, వాసు,మంగుల్ లాల్ నాయక్, మురళి మోహన్, ప్రదీప్, సత్యనారాయణ రెడ్డి, గణేష్, మల్లికార్జున్,కొప్పునూరి ప్రవీణ్, అంజయ్య, ప్రదీప్,సందీప్ గౌడ్, వీరశం, సంజీవ్ రెడ్డి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.. %ఖూ

# ఏ క్యాహై "బాబర్" భాయ్..!

## ఆప్కా ఫోన్ భీ ట్యాపింగ్ కియా..

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగినట్టు చెబుతున్నారు. నిన్న జరిగిన మీడియా సమావేశం సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్ తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు పేర్కొనడం గమనార్హం. విషయం ఏమిటంటే..? ఇటీవల జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి బాబర్ ఖాన్ కు ఫోన్ వచ్చినట్టు పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై అప్పటి స్థానిక ఏసిపి రంగస్వామికి ఈ విషయం తెలియజేసినట్లు బాబర్ పేర్కొన్నారు. తనకు ఫోన్ వచ్చిన సందర్భం తీసుకొని మాట్లాడుతానని చెప్పిన ఏసీపి రంగస్వామి ఆ తర్వాత కాలంలో ఇక్కడి నుండి ఆయన బదిలీ అయ్యారు. ఆ తర్వాత తాను కూడా ఆ ఫోన్ టాపింగ్ విషయమై యాదృచ్ఛికంగా వదిలి వేయడం జరిగిందన్నారు. తన ఫోన్ టాపింగ్ జరిగినట్లు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ వచ్చిన మాట వాస్తవమేనని బాబర్ ధ్రువీకరించడంతో మరోసారి ఫోన్ టాపింగ్ వ్యవహారం రాజకీయంగా ఇక్కడ సంచలనం రేగుతుంది. ఇప్పటికే బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు రూఢి కావడంతో సంచలనం రేకెత్తించింది. మరో నాయకుడు బాబర్ ఫోన్ కూడా ట్యాపింగ్ అయిందన్న విషయం బయటికి పొక్కడంతో నియోజకవర్గంలో ఎవరెవరి ఫోన్ల సంభాషణలు విన్నారో తెలియాల్సి ఉంది. ఇంత గోప్యంగా గత ఎన్నికల సందర్భంగా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ఇంత ఘోరానికి పాల్పడింది ఎవరు..? ఎందుకు ఈ పనికిమాలిన స్వేచ్ఛ ఎవరిచ్చారు..? దాదాపు నియోజకవర్గంలో ముఖ్యమైన వర్గాల ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు అవగతం అవుతుంది. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అనుచరుడిగా బాబర్ కు పేరుంది. మరి ప్రత్యర్థులు ఆమాత్రం టార్గెట్ చేస్తారు నో డౌట్. బాబర్ తన ఫోన్ టాపింగ్ వ్యవహారం విషయంలో స్పందించి ఉంటే వాస్తవాలు ఇంకా బయటికి తెలిసేవి. అప్పటి ఏసిపి రంగస్వామికి విషయం చెప్పి ఊరుకోవడం వల్ల వాస్తవాలు పక్కదారి పట్టాయి. చాలామంది సన్నిహితులు జూబ్లీహిల్స్ పోలీసులను బాబర్ సంప్రదించాలని కోరుతున్నట్లు సమాచారం..



# డాక్టర్ కార్తీక్ కు ఉత్తమ వైద్యుడిగా ప్రశంస

## బెస్ట్ అవార్డు అందుకున్న డాక్టర్ కార్తీక్ కు అభినందనలు


## సుమన్ టివి అద్వర్యంలో నిర్వహించిన డాక్టర్ల ఉత్తమ సేవలను గుర్తించి అవార్డు



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ కార్తీక్ చేస్తున్న సేవలకు సుమన్ టీవీ యాజమాన్యం ఉత్తమ పురస్కారాన్ని అందజేసింది. ఇటీవల నోవాటెల్ హెూటల్ లో జరిగిన అవార్డుల కార్యక్రమం సందర్భంగా డాక్టర్ కార్తీక్ కు సన్మానంతో పాటు ప్రశంసా పత్రాన్ని సుమన్ టివి యాజమాన్యంతో పాటు సిపిఐ నేత నారాయణ చేతుల మీదుగా అందజేశారు. సుమన్ టివి వారి ఆధ్వర్య%శీ%లో నిర్వహించిన ఉత్తమ సేవలకు గాను ఈ అవార్డు ఎంపిక చేసినట్లు డాక్టర్ కార్తీక్ మీడియా తెలిపారు. కోవిడ్ సమయంలో ఏంతొ మందికి ఉత్తమ సేవలను అందించి, షుగర్ వ్యాధి గ్రస్తులకు మరియు సేవలు అందిస్తున్న డాక్టర్ కార్తీక్ అవార్డు రావడం పట్ల అందరు హర్షం వ్యక్తం చేసారు. రెడ్ క్రాస్ సొసైటీలో ప్రముఖులైన డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ కుమారుడైన డాక్టర్ కార్తీక్ కు కూడా ఉత్తమం అవార్డు పొందడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని కోరుకుంటున్నారు..

# విష్ణు సహస్ర నామ పారాయణం చివరి రోజు పూజలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో 9 వార్డులో శ్రీ భవాని సహిత సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో షాద్నగర్ విష్ణు శాస్త్రనామ పారాయణ భక్తులు 4౦ రోజు చివరి రోజు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు శాస్త్రనామ పారాయణ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సన్మానించారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు అగ్గనూర్ బస్వం, కృష్ణ రెడ్డి, ఇబ్రహీం, వాసు, మాధువలు యాదవ్,చంద్రశేఖర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రతీ హామీ అమలుకై ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుంది





## పేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

ప్రతీ హామీని నెరవేర్చాలనే తపనతోనే ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి పొంగులేటి పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నర పూర్తి చేసుకుందని అన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో ఆనాడు పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలు అమలు చేస్తూనే... రాష్ట్రం సుమారు రూ.8.19 లక్షల కోట్ల అప్పులో ఉన్నప్పటికీ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదవాడి కళ్లలో ఆనందాన్ని చూడాలని అభివృద్ధి , సంక్షేమాన్ని రెండూ అమలు చేస్తూ వస్తుందని అన్నారు. ప్రతీ హామీని నెరవేర్చాలనే తపనతో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఒక్క రూపాయి చార్జీ లేకుండా ఉచిత బస్సు ప్రయాణం, 40శాతం మెస్ ఛార్జీలు పెంపు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీల పెంపు, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, క్వింటా సన్నాలకు రూ.500 బోనస్, కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రైతన్నలకి ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాల్లో రూ.17వేల కోట్ల రుణమాఫీ చేస్తే... ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన పది నెలలోనే రూ.21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అన్నారు. పేదవాడు కలలు కన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటి కలను ఆనాటి ప్రభుత్వం పదేళ్లుగా కలలాగానే మిగిలిస్తే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి రాగానే ఆ కోరిక నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. ఆనాటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా ఎకరానికి రెండు విడతల్లో రూ.10వేలు ఇస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.12 వేలు ఇస్తున్నా మని అన్నారు. గత మూడు రోజుల క్రితం నుంచి రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయని, తొమ్మిది రోజుల్లోనే మొత్తం రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధులు లబ్ధిదారుల రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం తరుపున నిలబడే అభ్యర్థులను దీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో "ఘల్లు ఘల్లు" మంటూ షూటింగ్ సందడి

## - జబర్దస్త్ కామెడీ షో ఫేం, సినీ నటుడు నూకరాజు, బిట్టు కాంబినేషన్ లో సాంగ్ - ప్రముఖ కొరియోగ్రాఫర్ కోనేటి రాజు మాస్టర్ దర్శకత్వంలో పాట చిత్రీకరణ - షూటింగును లాంఛనంగా ప్రారంభించిన జర్నలిస్టు కెపి, డాక్టర్ కార్తీక్, యువనేత వంశీ

"ఘల్లు ఘల్లు" మంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఈటీవీ జబర్దస్త్ కామెడీ షో ఫేం, వర్ధమాన సినీ నటుడు నూకరాజు, ప్రముఖ డాన్సర్ బిట్టు కాంబినేషన్ లో వస్తున్న నూతన పాట చిత్రీకరణ ప్రారంభమైంది. ఫరూక్ నగర్ ప్రాంతంలోని బొబ్బిలి చెరువు గట్టుపై ప్రముఖ కొరియోగ్రాఫర్ కోనేటి రాజు మాస్టర్ దర్శకత్వంలో ఈ పాట షూటింగును ఏర్పాటు చేశారు. షూటింగ్ ముహూర్తపు షాట్ పూజా కార్యక్రమాలలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు కెపి, డాక్టర్ కార్తీక్, యువ నాయకుడు వంశీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పాటకు కెమెరామెన్ గా బాలు వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జర్నలిస్టు కేపీ డాక్టర్ కార్తీక్ యువ నాయకులు వంశీ మాట్లాడుతూ..ఇప్పటి వరకే అనేక కామెడీ షోలు చిత్రాల్లో నటించి మంచి పేరు సంపాదించుకున్న నూకరాజు ఈ పాటలో హైలెట్ గా నిలుస్తారని, డాన్సర్ బిట్టు నృత్యం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కోనేటి రాజు మాస్టర్ ఇటు టీవీ షోలు అటు సినిమా రంగంలో రాణిస్తూ ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించి షాద్ నగర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకొస్తున్నారని వారు ప్రశంసించారు. ఈ పాట పెద్ద హిట్ కావాలని వారు ఆకాంక్షించారు. ఈ షూటింగ్ కార్యక్రమంలో కొత్తపేట ఉస్మాన్ పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, గడ్డమీది రమేష్ తదితరులు పాల్గొన్నారు..



# కాలనీ వాసులకు సౌకర్యవంతంగా రోడ్డు

## కాంగ్రెస్ యువ నాయకులు మురళీమోహన్ అప్పి

షాద్ నగర్ మున్సిపల్ పట్టణం 27వ వార్డులో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం పక్కన రోడ్డుపై గుంతలు ఏర్పడి నీరు నిండడం వల్ల వెంకటేశ్వర కాలనీ రైతు కాలనీ ఫరూక్ నగర్ ప్రాంతాలకు సంబంధించిన ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో పట్టణ మున్సిపల్ శాఖ సహకారంతో కాలనీ నాయకులు మురళీమోహన్ అప్పి మంగా మధు మంగ అశోక్ తదితరులు ఆధ్వర్యంలో రోడ్డును సౌకర్యవంతంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న దరిమిల ఐరన్ ఓర్ మట్టిని వేసి గుంతను పూడ్చినట్లు తెలిపారు. చాలాకాలంగా ఈ సమస్య ఉందని ఆయా కాలనీలకు సంబంధించిన ప్రజలు తమను కోరడంతో ఈ వెసులుబాటు కల్పించినట్లు మురళీమోహన్ అప్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలిపూర్ సీనియర్ నాయకులు శ్రీశైలం గౌడ్ తదితరులు ఉన్నారు.. %ఖా





# దస్తావేజు లేఖరుల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఒగ్గు కిషోర్

## అసోసియేషన్ ఎన్నికల్లో 30 ఓట్లు సాధించిన యువ కిషోరం

### ముచ్చటగా మూడోసారి అధ్యక్షునిగా కిషోర్



షాద్ నగర్ దస్తావేజు లేఖరుల అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఒగ్గు కిషోర్ గెలుపొందారు. శుక్రవారం జరిగిన దస్తావేజు లేఖరుల అసోసియేషన్ ఎన్నికల్లో ముగ్గురు పోటీ చేశారు. ఒగ్గు కిషోర్, మామిడిపల్లి శరత్, బసవరాజులు ఈ ఎన్నికల్లో పోటీపడ్డారు. మొత్తం 42 మంది దస్తావేజు లేఖరుల సభ్యుల సంఖ్య మధ్య ఎన్నికలు జరిగాయి. ఇందులో ఒగ్గు కిషోర్ కు ఏకంగా 30 ఓట్లు పోలవగా, మామిడిపల్లి శరత్ కు 4 ఓట్లు, బసవరాజుకు ఎనిమిది ఓట్లు వచ్చాయి. దీంతో 30 ఓట్లు సాధించిన ఒగ్గు కిషోర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఎలక్షన్ కమిటీ సభ్యులుగా వెంకటయ్య, వహాబ్ ఖాన్, ఇఫ్తేకార్ లు వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఒగ్గు కిషోర్ ముచ్చటగా మూడవసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. రెండుసార్లు ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో కూడా భారీ ఓట్లు సాధించి మరోసారి అధ్యక్ష హెూదాను నిలబెట్టుకున్నారు.

**దస్తావేజు లేఖరుల సంక్షేమానికి కృషి..**

షాద్ నగర్ దస్తావేజు లేఖరుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షులు ఒగ్గుకిషోర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా మరో పర్యాయం పోటీ జరిగినప్పటికీ తనపై ఎంతో విశ్వాసంతో భారీగా ఓట్లు వేసి తనను గెలిపించినందుకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దస్తావేజు లేఖరుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని కిషోర్ పేర్కొన్నారు. తన గెలుపుకు సహకరించిన సహచర దస్తావేజు లేఖరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# హాస్టల్ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి

## ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్



గిరిజన వసతి గృహ విద్యార్థులు ఎవరికైనా సమస్యలు ఏర్పడితే వెంటనే ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ నాయకులు విద్యార్థులకు సూచించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని ఎస్టి బాలుర వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజంలో చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తారని అలాగే హాస్టల్ విద్యార్థులు వారికి ఎటువంటి సమస్యలున్న ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురావాలని వారికి విజ్ఞప్తి చేసారు అలాగే హాస్టల్ ఉండే విద్యార్థులకు సౌకర్యాలు సరిగ్గా లేకపోయినా ఆహార నాణ్యత లోపించిన ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురవాలి అని అన్నారు. అలాగే విద్యార్థులు మానసిక ఒత్తికిడి లోనుకకూడదు అలాగే భద్రత విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే కచ్చితంగా ఉంటే మాకు చెప్పండి అని వారు విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జి. శివ శంకర్, అదిల్, మరియు హాస్టల్ వార్డెన్ గారు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా దివంగత సీనియర్ నేత ఎం సుదర్శన్ రావు జయంతి వేడుకలు...





## తెలంగాణ ఉద్యమ నేత ఎం సుదర్శన్ రావు సేవలు మరువలేనివి...

## మండలి విపక్ష నేత ఎస్ మధుసూదనాచారి, పలువురు నేతలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

పేదల పక్షపాతి దివంగత తెలంగాణ ఉద్యమ నేత ఎం సుదర్శన్ రావు సేవలు చిరస్మరణీయమని మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ఏం సుదర్శన్ రావు జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. కూకట్పల్లి గుడ్ షెడ్ రోడ్ లో జరిగిన జయంతి వేడుకల్లో పలువురు కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏం సుదర్శన్ రావు చిత్రపటానికి మధుసూదనా చారి, ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ప్రముఖ సంఘ సేవకులు కురుమయ్యగారి కొండలరావు, ఎం అభిలాష్ రావు, బిజెపి కోరుట్ల ఇన్చార్జ్ సురభి నవీన్ రావ్, కపిల్ రాజు, గజ్జల నగేష్, పి రఘునందన్ నేత, రామ్మోహన్ రావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఏం సుదర్శన్ రావు కీలక భూమిక పోషించారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కృషి చేసిన ఎం సుదర్శన్ రావు ఎంతోమంది నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు. కూకట్పల్లి ఈ ప్రాంతంలో గల కార్మికుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దుర్గారావు, దేవేందర్రావు, డి భాస్కర్ రెడ్డి, కన్నయ్య ,బిక్షపతి, మాచర్ల భద్రయ్య, సిహెచ్ అనిల్, లక్ష్మణ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# గొందళి సమాజ్ సంఘంను బీసీ జాబితాలో చేర్చండి...

## బీసీ.కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసిన ఏక్నాథ్ దున్గే...

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**

తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే వారి సంఘం సభ్యులు గొందలి సంఘం కళాకారులతో ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను గొందళి సమాజ్ సంఘం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం పడుతున్న ఇబ్బందులను బీసీ కమిషన్ ముందు గొందళి సంఘం కళాకారులతో వివరంగా ఆటపాటలతో చూపించిన గొందళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాద్ దున్గే ఇప్పుడిప్పుడే తమ పిల్లలు పై చదువులు చదువుతున్నార నీ అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘంను బీసీ జాబితాలో చేర్చడం వల్ల వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు, కులం సంఘం, భవనాలు తదితర సర్టిఫికెట్లు ప్రభుత్వ నుండి అందుతాయ నీ రాష్ట్ర ప్రభుత్వం తమ విన్నపమును దృష్టిలో పెట్టుకొని తమ కులమును బీసీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు,తము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందుకు స్పందించిన ,బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొందళి సమజ్ సంఘం సభ్యులు, కళాకారులు, మహిళలు, ాతదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి ఆపన హస్తం సీఎం రిలీఫ్ ఫండ్... పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ కాలనీ కి చెందిన బత్తుల నర్సింగరావుకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని



బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# భూముల విషయమై వచ్చి మృత్యువు ఒడిలోకి..

## షాద్ నగర్ క్లాసిక్ లాడ్జిలో విక్రం రెడ్డి మృతి

## గోవాలో స్థిరపడ్డ మొగలిగిద్ద వాసి విక్రమ్ రెడ్డి

## గోవాలో స్థిరపడ్డ మొగిలిగిద్ద వాసి

## షాద్ నగర్ లోనీ ఓ లాడ్జిలో గుండెపోటుతో మరణించాడు.

ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామానికి చెందిన విక్రమ్ రెడ్డి మొదట ముంబైలో ఉండేవాడు ఆ తరువాత గోవాలో స్థిరపడ్డాడు. అయితే విక్రమ్ రెడ్డి (56) కుటుంబ సభ్యులకు మొగిలిగిద్ద గ్రామాల్లో భూములు ఉన్నాయి. దీనికి సంబంధించి ఈనెల 15న స్థానిక క్లాసిక్ లాడ్జిలో తన బంధువులతో కలిసి లాడ్జిలో దిగాడు. భూముల సెటిల్మెంట్ కోసం వచ్చిన విక్రమ్ రెడ్డికి నిన్న గుండెపోటు వచ్చింది. స్థానిక ఆసుపత్రికి తరలించగా విక్రమ్ రెడ్డి పరిస్థితి క్షీణించడంతో చనిపోయాడు. దీంతో పోలీసులు శవాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు. భూములకు సంబంధించి అతను గోవా నుండి రావడం జరిగిందని అతనికి సంబంధించిన కుటుంబ సభ్యులు తదితరులు ఇక్కడే ఉంటారని ఇతను మాత్రం గోవాలో స్థిరపడ్డాడని తెలిపారు. విక్రం రెడ్డి తండ్రి పేరు రఘునందన్ రెడ్డి. చాలా కాలం తర్వాత సొంత ప్రాంతానికి వచ్చి ఇక్కడే మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదం నెలకొంది. పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,జూన్ 20 (తెలుగు - వెలుగు):**

సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్ల బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ప్లవర్ కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ప్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్బాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ప్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రో÷-డడెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్దాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ప్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూన్20 (తెలుగు - వెలుగు):**

ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు. సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

# కాన్వాయ్ ఢీకొని మృతి చెందిన సింగయ్య

## కుటుంబానికి పదిలక్షల సాయం ప్రకటించిన జగన్

## సింగయ్య భార్యను కలసి చెక్కును అందించిన అంబటి

**గుంటూరు,జూన్20(తెలుగు - వెలుగు):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా ఏటుకూరు బైపాస్ వద్ద కారు ఢీకొని మృతి చెందిన వెంగళాయపాలెంకు చెందిన చీలి సింగయ్య కుటుం బానికి జగన్ పదిలక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, బలసాని కిరణ్ కుమార్, నూరిఫాతిమాలు శుక్రవారం వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వైసీపీ పార్టీ తరఫున 10 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును అందజేశారు. సింగయ్యను ఢీకొట్టిన వాహనం వైసీపీ నేత దేవినేని అవినాష్ ప్రధాన అనుచరుడు గొట్టిపాటి హరీష్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ 'సింగయ్య వైసీపీ కార్యకర్త, వైఎస్ జగన్ అభిమాని. జగన్ పర్యటనలో కారు యాక్సిడెంట్‌తో సింగయ్య మృతి చెందారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది. విషయం తెలిసిన వెంటనే జగన్ ఆయన కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సింగయ్య భార్యకు అందించాం. సింగయ్య మృతిని కూడా ప్రభుత్వం రాజకీయం చెయ్యాలని చూసింది. జగన్ పర్యటనపై వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా ఎవరూ భయపడరు, వాటిపై న్యాయపోరాటం చేస్తాం. వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా నిర్బంధిస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. జగన్ పర్యటనకు ప్రజలను రానివ్వకుండా చేయాలని ప్రభుత్వం, పోలీసులు ద్వారా కుట్ర పన్నింది. ఆ కుట్రను ఛేదించుకుంటూ వేలాది మంది జనం తరలివచ్చారని అన్నారు. 'సింగయ్య వైసీపీకి కరుడుగట్టిన కార్యకర్త. యాక్సిడెంట్‌లో ఆయన చనిపోవడం బాధాకరం. ఈ విషయం



తెలుసుకోగానే వైఎస్ జగన్ మమ్మల్ని అందరినీ సింగయ్య ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి అండగా ఉండమని ఆదేశించారు. జగన్ పంపిన 10 లక్షలు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ఆ కుటుంబానికి అందించాం. సింగయ్య కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# వైసిపి దాష్టీకం తట్టుకోలేకే కూటమికి పట్టం

## అప్పులు, దోపిడీలతో వ్యవస్థలను కుప్పకూల్చిన వైసిపి

## మండిపడ్డ జనేసన ఎమ్మెల్సీ నాగబాబు

**అమరావతి,జూన్20 (తెలుగు - వెలుగు):**

వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని, అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అన్నారు. గత ఏడాది నాటికి రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రూ.5 లక్షల కోట్ల అప్పులతో, వ్యవస్థల దోపిడీతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని మండిపడ్డారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని నాగబాబు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు స్పందించారు. 'రుణ భారంతో అప్పజెప్పిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడిపిస్తోంది. స్వార్ధ ప్రయోజనాలకై ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గట్టిగా బుద్ధి చెప్పారు. అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి హంతకులకు వంత పాడడం, పోలీస్ వ్యవస్థను బెదిరించడం దేనికి నిదర్శనం. సమస్యలు, సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకురండి.. ప్రతిస్పందించే యంత్రాంగం అందుబాటులో ఉందని నాగబాబు అన్నారు. ' మొదటి ఏడాదిలోనే సంక్షేమం, మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలనలతో ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ముగ్గురు కలిసి మరింత అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ధీమా వ్యక్తం చేశారు.

# మొక్కలు నాటిన ఏర్గట్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

**తెలుగు వెలుగు (ఎయిర్ గట్ల మండలం)**

ఎయిర్ గట్ల మండలం నిజామాబాద్ జిల్లాపచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు సుమారు 30కి పైగా వేప చెట్లు, కానుగ చెట్లను నాటడం జరిగింది. పాఠశాల ఆవరణ పచ్చదనంతో పాటు భవిష్యత్తులో చక్కని నీడను,చల్లని గాలిని అందించడం కోసం ఈ చెట్లను నాటడం జరిగిందని, వీటి సంరక్షణ కోసం ట్రీ గాడ్స్ నీ కూడా ఏర్పాటు చేస్తున్నామని, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి తెలిపారు. విద్యార్థులు ఈ మొక్కలకు ప్రతినిత్యం నీటిని అందించాలని, వాటి సంరక్షణ కోసం పిల్లలతో కమిటీని కూడా ఏర్పాటు చేసి, ఆ మొక్కల బాగోగులు విద్యార్థులకు అప్పచెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, పవన్, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్ శర్మ, గంగాధర్, రాజనర్సయ్య, గంగా మోహన్, ట్వింకిల్, జ్యోతి, సబితా పాల్గొన్నారు.



# వికసిద్భారత్ సంకల్ప సభకు రావలసిందిగా కరపత్రాల పంపిణీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాల పాలన, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడుగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జూన్ 22 ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ లో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప సభలో పాల్గొనవలసిందిగా కూకట్ పల్లీ డివిజన్ ప్రజలను కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యరావు ఇంటింటికి తిరుగుతూ వారికి ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. వికసిద్భారత్ సంకల్ప సభను ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, వీరన్ కుమార్, రమణారెడ్డి, సంతోష్ గుప్తా, మంజునాథ్, రవి,రాము తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరేట్ వద్ద 23 న యువత పోరు

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం అనపర్తి వైసీపీ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు,నిరుద్యోగుల సమస్యలపై (యువత పోరు) ఈనెల 23న జిల్లా కలెక్టరేట్ల వద్ద ఆందోళన నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే సత్తి తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు ప్రభుత్వ వేధింపులకు గురికావడం విచారకరమని మాజీ ఎమ్మెల్యే సత్తి అన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించే యువత పోరులో యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్మెంట్ కి సంబంధించి బకాయిలు వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగుకీ రూ.36 వేలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని అనపర్తి మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు దుర్గారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ నేతలు నల్లమిల్లి మురళి మోహన్ బాలకృష్ణారెడ్డి,తాడి సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో అంతర్జాతీయ యోగా డే

## వానపడితే ఆంధ్ర వర్సిటీలో ప్రత్యేక వేదిక ఏర్పాటు

**విశాఖపట్టణం,జూన్20(తెలుగు - వెలుగు):**

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ సాగరతీరం ముస్తాబయింది. యోగాంధ్ర 2025 కోసం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిమీ మేర వేదికలు సిద్ధం చేశారు. అన్ని వేదికలలో మ్యాట్‌లు, విద్యుద్దీపాలు, ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. రికార్డు స్థాయిలో ఒకేచోట 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా ఏర్పాట్లు చేశారు. ఒకవేళ వర్షం పడితే.. కార్యక్రమాన్ని కొనసాగించేందుకు ఆంధ్ర వర్సిటీలో ప్రత్యామ్నాయ వేదిక కూడా సిద్ధంగా ఉంది. జూన్ 21న ఉదయం 6.25 గంటలకు యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఉదయం 6.30 నుంచి 7 గంటల వరకు అతిథులు ప్రసంగించనున్నారు. 6.30 నుంచి 6.45కు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఏపీ ముఖ్యమంత్రి, ఏపీ ఉపముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం ప్రధాని 15 నిమిషాలు ప్రసంగించనున్నారు. ఇక 7 గంటలకు ఆసనాలు ప్రారంభించి.. 7.45 వరకు నిర్వహిస్తారు. దాంతో యోగాంధ్ర 2025 ముగుస్తుంది. యోగాంధ్ర 2025 నేపథ్యంలో నేడు విశాఖ నగరానికి వీవీఐపీల తాకిడి ఉంటుంది. ఇంటర్నేషనల్ యోగా డే కోసం సాయంత్రం విశాఖకు ప్రధాని నరేంద్ర మోడీ చేరుకోనున్నారు. సాయంత్రం ప్రత్యేక విమానంలో నగరానికి ప్రధాని చేరుకుంటారు. ఇప్పటికే నగరంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక విమానంలో సాయంత్రం 5.30 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఐఎన్‌ఎస్ డేగాకు వెళ్లి.. ప్రధానికి స్వాగతం పలుకుతారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుకుంటారు. ప్రధాని మోడీ స్వాగత కార్యక్రమాల్లో పాల్గొని పోర్టు అతిథి గృహానికి వెళ్తారు. మంత్రి నారా లోకేశ్ విశాఖ చేరుకుంటారు. రాత్రికి పార్టీ కార్యాలయంలోనే బస చేస్తారు.

# కాళేశ్వరం దండగమారి ప్రాజెక్ట్

## దానిపై మరిన్నినిధులు వృథా చేయడం తగదు

## సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్20(తెలుగు - వెలుగు):**

కాళేశ్వరం ప్రాజెక్టు దండగమారి ప్రాజెక్ట్ అని, దానిపై అనవసరంగా నిధులు వృథా చేయవద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిందని, ఇంకా నష్టాలను ప్రజలపై రుద్దవద్దన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు తీసేసి.. వాటిలోని పైపులను వాడుకోవాలని సూచించారు. ఆ మూడు బ్యారేజీల మరమ్మతులకు రూ.20వేల కోట్లు ఖర్చు అవుతోందని, అంత ఖర్చు పెట్టినా వరద ఉద్ధృతి వల్ల బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఆ మూడు ప్రాజెక్టులకు పెట్టే ఖర్చుకు బదులు ప్రాణహిత పూర్తి చేస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. 3 ప్రాజెక్టులు తీసేయడం వల్ల కేవలం రూ.10వేల కోట్ల నష్టం వస్తుంది. వీటికి మరమ్మతులు చేసే బదులు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో గోదావరిపై 14 చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అని నేను చెప్పలేదు. కేవలం ఆ మూడు బ్యారేజీలపై మాత్రమే మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. తెలంగాణను సంప్రదించకుండా ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టులు చెపడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపేయాలి.పరివాహక ప్రాంతాల వారీగా నిబంధనల మేరకు నీటి వాటాలు జరగాలి. ఇద్దరు సీఎంలు కూర్చొని బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుకోవాలన్నారు. నీటి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు కడుతున్న ఏపీకి కొత్త ప్రాజెక్టులు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు. ఉన్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలన్నారు.

# వరంగల్ కోర్టుకు బాబు బెదరింపు

## ముమ్మర తనిఖీలు చేపట్టిన పోలీసులు

**హనుమకొండ,జూన్20(తెలుగు - వెలుగు):**

వరంగల్ కోర్ట్ ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఓ ఆగంతకుడు పోలీసులకు ఫోన్ చేసి బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. డయల్100 నెంబర్‌కి ఫోన్ చేసి చెప్పడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. కోర్టు ప్రాంగణంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కోర్టు ప్రాంగణంలో పెట్టిన ఆరు డిటోనేటర్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సకాలంలో పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. కోర్ట్ పరిసరా ప్రాంతాలను పోలీసులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలను కోర్టు ప్రాంగణం నుంచి దూరంగా పంపించి వేశారు. ఫోన్ ఎక్కడ నుంచి వచ్చింది.. ఎవరు చేశారనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కోర్టు ప్రాంగణం మొత్తం ఆధీనంలోకి తీసుకుని జల్లెడ పట్టారు. ఈ క్రమంలోనే కోర్టు ఆవరణలో భద్రపరిచిన 6 డిటోనేటర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డిటోనేటర్లను ఆత్మకూరుకు చెందిన ఓ కేసు విషయంలో గతంలో స్వాధీనం చేసుకున్నవిగా గుర్తించారు. డిటోనేటర్లకు సంబంధించిన కేసు ఎప్పుడు కొట్టివేసినట్లు పోలీసులు వెల్లడించారు. తాజా బాంబ్ బెదిరింపు కాల్‌కు ఈ డిటోనేటర్లకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులు, కోర్టు సిబ్బంది పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. బెదిరింపు కాల్ చేసిన అజ్ఞాత వ్యక్తి కోసం గాలిస్తున్నారు. బాంబ్ బెదిరింపు కాల్‌తో జిల్లా కోర్టుకు వచ్చిన వారు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకుండా కోర్టు వద్ద భారీగా పోలీసులను మోహరించారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## ప్రతి గ్రామం పేదవారికి ఇళ్లు వచ్చేలా కృషి

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన మంత్రి వివేశ

**సిద్దిపేట,జూన్20 (తెలుగు - వెలుగు):**

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని పేర్కొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని మంత్రి వివేక్ తెలిపారు. మ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి కింద 79 వేల మంది లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ÷ళిదలకు రేషన్‌కార్డ్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. 600 గజాల స్థలంలో ప్రతి నిరుపేద ఇండ్లు కట్టుకునేందుకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య, వైద్యం, ఇండ్లు, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి



ఉందని చెప్పారు. 600 గజాల కంటే ఎక్కువ ఇంటి నిర్మాణం ఉండేలా లబ్దిదారులు చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# యోగాతో యోగ్యత వస్తుంది

## ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు

## కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు





**హైదరాబాద్,జూన్20 (తెలుగు - వెలుగు):**

యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్య నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.


# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## ప్రతి గ్రామం పేదవారికి ఇళ్లు వచ్చేలా కృషి

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన మంత్రి వివేక్

**సిద్దిపేట,జూన్20(తెలుగు - వెలుగు):**

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని పేర్కొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని మంత్రి వివేక్ తెలిపారు. మ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి కింద 79 వేల మంది లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ÷ళిదలకు రేషన్‌కార్డ్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. 600 గజాల స్థలంలో ప్రతి నిరుపేద ఇండ్లు కట్టుకునేందుకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య, వైద్యం, ఇండ్లు,



రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 600 గజాల కంటే ఎక్కువ ఇంటి నిర్మాణం ఉండేలా లబ్దిదారులు చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# భూమన కరుణాకర్ బురదజల్లే యత్నాలు

## వేదపారాయణానికి ఎక్కడా లోటు లేదు
## అర్చకులపై వేధింపులు పూర్తి అబద్దం
## నిర్దిష్ట ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు
## భూమన ఆరోపణలను తిప్పికొట్టిన టిటిడి

**తిరుమల,జూన్20 (తెలుగు - వెలుగు):**

తిరుమల తిరుపతి దేవస్థానంపై వైఎస్సార్ సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ బోర్డు స్పందించింది. టీటీడీపై భూమన ఆరోపణలు అవాస్తవాలు, అభూత కల్పనలే అని స్పష్టం చేసింది. భూమన నిర్ధిష్టమైన ఆధారాలు లేకుండా టీటీడీ మీద బురద జల్లడం శోచనీయమంటూ మండిపడింది. శ్రీవారి ఆలయంలో తరతరాలుగా వస్తున్న వేద పారాయణానికి తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోందని.. వేద పారాయణ చేసే వారితో అవహేళనగా మాట్లాడారనటం పూర్తిగా అవాస్తవం అని టిటిడి పేర్కొంది. తిరుమలలోని అన్ని ముఖ్య ప్రాంతాలతో పాటు కాలిబాట మార్గాల్లో కూడా ఓం నమో వేంకటేశాయ నామాన్ని ప్రతిధ్వనించేలా ఏర్పాటు చేశాం. వేద పాఠశాలల్లో వేద విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం పెంచే విధంగా కూడా చర్యలు చేపడుతున్నాం. శ్రీవారి ఆలయంలో విధులు నిర్వర్తించే అర్చకులను తనిఖీ చేయడమన్నది పూర్తిగా వాస్తవ దూరం. అర్చకులకు ఇచ్చే గౌరవంలో ఎలాంటి లోటుపాట్లు లేవు. ఆలయం లోపల ఇటీవల కాలంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. శ్రీవారి దర్శనాలు, తీర్థ ప్రసాదాలు, తదితర అంశాలపై భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ విధానాన్ని ప్రారంభించి పారదర్శకతకు పెద్దపీట వేశాం. టీటీడీ కేటాయించిన స్థలానికన్నా ఎక్కువ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టినందుకు కోర్టు ఆదేశాలు ప్రకారం విశాఖ శారదా పీఠం, మరో రెండు మఠాలకు నోటీసులు జారీ చేశాం. ఏఐ టెక్నాలజీతో దర్శనం చేయిస్తామని చెప్పి.. భక్తులను అడ్డుకుంటున్నారని అవాస్తవాలు పలికే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది.తంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషించి భక్తుల సౌకర్యార్థం శాస్త్రీయ పద్ధతిలో సమయ పాలన పాటిస్తూ.. క్యూలైన్లను పకడ్బందీగా నిర్వహిస్తూ వస్తున్నాం. బయట క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు 22 ఫుడ్ కౌంటర్లను అదనంగా ఏర్పాటు చేసి శ్రీవారి సేవకుల ద్వారా అన్న పానీయాలను అందిస్తున్నాం. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా వారాంతాల్లో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలను అందిస్తున్నాం. ఏఐ ప్రాజెక్టు సాకారం కావడానికి టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటోంది. 2023 సంవత్సరం పరకామణిలో జరిగిన ఒక సంఘటన కారణంగా ఏర్పడిన అపవాదును తొలగించడానికి ఒక సంవత్సర కాలంగా ఒక పకడ్బందీ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ వ్యవస్థపై కోల్పోయిన నమ్మకాన్ని పున:స్థాపించేలా పరకామణిలో ఎస్ఓపీ తయారు చేశాం. ఎవరైనా పరకామణిలో ప్రవేశించాలంటే ఈ ఎస్ఓపీలో పేర్కొన్న విధంగా భద్రతా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇంతటి పకడ్బందీ వ్యవస్థ వల్ల గత సంవత్సర కాలంగా పరకామణిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం' అని పేర్కొంది.

# ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది

**ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది**
**రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం**
**జగన్నాథుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా**
**ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ**

**భువనేశ్వర్,జూన్ 20 (తెలుగు - వెలుగు):**

ఒడిశాలో మొదటిసారిగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, ప్రజా సేవలతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసిందని.. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజని ప్రధాని మోడీ అన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం మాత్రమే కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవమని అభివర్ణించారు. ఏడాదిలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి మోహన్ మాఝి, ఆయన మొత్తం బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాగా, 2024 జూన్ లో జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీని మట్టికరిపించి.. ఒడిషా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. 'జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా'అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని



తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, క్రమంగా వాటిని అభివృద్ధి చేసేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.18,600 కోట్ల విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 'ఒడిశా విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించారు. అలాగే పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ఒడిశా పర్యటన అనంతరం.. ప్రధాని విశాఖకు రానున్నారు. రాత్రి అక్కడే బస చేసి, శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# భారత్ కోసం గగనతలం తెరిచిన ఇరాన్

**ఇరాన్ నుంచి భారతీయ విద్యార్థులు వెనక్కి**

**న్యూఢిల్లీ,జూన్ 20 (తెలుగు - వెలుగు):**

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉద్ధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులు బాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకు పోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను ఆ దేశం తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు. కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు ప్రక్రియ సులభం కానుంది. ఇదిలాఉంటే, ఇరాన్‌లో దాదాపు 4వేల మంది భారతీయులు ఉండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమాచారం.

# దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్

## మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా వివేక్ వెల్లడి
## ఇందిరమ్మ ఇ÷-లల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి


**సిద్దిపేట,జూన్ 20 (తెలుగు - వెలుగు)**

: దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని మంత్రి వివేక్ అన్నారు. శు క్రవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా వివేక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తోందన్నారు. ప్రజలందరూ ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూస్తు న్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు స్వేచ్ఛనిచ్చామని చెప్పారు. ప్రజలకు మేలు చేయాలనదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో మంచి పనులు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతులందరికి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా అందిస్తున్నామని, సన్న వడ్లు పండించిన వారికి రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే సదుద్దేశంతో రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు అన్ని స్కీములు అమలు చేస్తామన్నారు. త్వరలోనే రాజీవ్ యువ వికాసం పథకం కూడా ప్రారంభమవుతోందని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ప్రజలు, అధికారులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.

# పవన్ కళ్యాణ్ కనిపించారా

## వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల

**శ్రీసత్యసాయి,జూన్20(తెలుగు - వెలుగు):**



వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏవేవో మాట్లాడిన పిఠాపురం పీఠాధిపతి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కనబడటం లేదని వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల విమర్శించారు. శ్రీ సత్యసాయిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 'డిప్యూటీ సీఎం' పవన్ కళ్యాణ్ ఎక్కడైనా కనిపించారా? అంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శించారు. పవన్ గురించి శ్యామల చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ సహా నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణపై కూడా యాంకర్ శ్యామల హాట్ కామెంట్స్ చేశారు. 'రాష్ట్రంలో కూటమి నాయకుల గెలుపు కానే కాదు.. అంతా మాయ. హిందూపూర్‌లో ఓ పోలింగ్‌లో వైసీపీకి ఒక్క ఓటు వచ్చిందంటే.. నందమూరి బాలకృష్ణ గెలుపు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. బాలకృష్ణది అసలు గెలుపు కానే కాదు. మూడుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచినా.. హిందూపూర్‌లో అభివృద్ధి శూన్యం. హిందూపూర్‌లో డిగ్రీ కళాశాల లేని పరిస్థితి ఉంది, కేవలం బోర్డుకే పరిమితమైంది. బాలకృష్ణ సినిమా షూటింగ్‌లో బిజీ, ఆరు నెలలకు ఒకసారి హిందూపూర్ వస్తారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏవేవో మాట్లాడిన పిఠాపురం పీఠాధిపతి ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కనబడటం లేదు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఎక్కడైనా కనిపించారా?' అంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శించారు.

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోటోపై వివాదం

## ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ గందరగోళం

**సిద్దిపేట,జూన్20(తెలుగు - వెలుగు):**

దుబ్బాకలో ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ గందరగోళంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్లెక్సీలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఫొటో చిన్నదిగా ఉండటంతో ఎమ్మెల్యేతోపాటు భారాస కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో భారాస కార్యకర్తలకు పోటీగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారులు, పోలీసులు సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా ఇరు వర్గాలు తగ్గకపోవడంతో కార్యక్రమం రసాభాసగా మారింది. అదే సమయంలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అక్కడి చేరుకున్నారు. పరిస్థితి చూసి జిల్లా పాలనాధికారి హైమావతి.. పోలీసులు, అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభా వేదికపైకి వచ్చిన ఎమ్మెల్యే.. ప్రోటోకాల్ లేని వ్యక్తులు దిగాలని సూచించడంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో మరోసారి ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణ నెలకొంది. దీంతో హడావిడిగా మంత్రి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేసి వెళ్లిపోయారు. మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతున్నప్పుడు కాంగ్రెస్, భారాస నాయకులు పోటాపోటీగా నినాదాలు చేయడంతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ డే

## మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,జూన్20( తెలుగు - వెలుగు):**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ దినోత్సవ వేడుకలకు సిద్ధమైంది.. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు నిర్వహించనుంది.. దీని కోసం జిల్లాకు 2 లక్షల రూపాయల చొప్పున రూ.52 లక్షలు రెవెన్యూ డేకు ప్రభుత్వం విడుదల చేసింది.. రెవెన్యూ డే సందర్భంగా ప్రతీ రెవెన్యూ జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహిం చను న్నారు.. రెవెన్యూ ఉద్యోగుల బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్ర మాలు జరగను న్నాయి.. రెవెన్యూ దినోత్సవ వేడుకలపై రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. రేపు జరిగే రెవెన్యూ దినోత్సవాన్ని జయప్రదం చేయండి అంటూ పిలుపునిచ్చారు.. ప్రతి ఏటా జూన్ 20వ తేదీన అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో రెవెన్యూ దినోత్సవాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.. ప్రజలకు, రైతులకు భూ సంబంధ అంశాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి సలహాలు స్వీకరిస్తామన్నారు.. ఇక, ఉత్తమ సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులకు ఈ సందర్భంగా సన్మానం చేస్తామని పేర్కొన్నారు.. బాగా పని చేసిన రెవెన్యూ ఉద్యోగులను గుర్తించి కమేండేషన్ సర్టిఫికేట్ జారీ చేస్తాం.. రెవెన్యూ దినోత్సవంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు.

# బెంగాల్‌లో లారీని ఢీకొన్న బొలెరీ వాహనం

## రోడ్డు ప్రమాదంలో 9మంది దుర్మరణం

**కోల్‌కతా,జూన్20(తెలుగు - వెలుగు):**

పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. శుక్రవారం ఉదయం జాతీయ రహదారి-18పై నోమిషల్ గ్రామ సమీపంలో బొలెరో వాహనం.. ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే వారంతా అప్పటికే మృతి చెందారని వైద్యులు వెల్లడించారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే పురులియాలోని బారాబజార్ పోలీస్ స్టేషన్ పరిధి అడబానా గ్రామంలో జరిగిన వివాహానికి వీరంతా హాజరై.. కారులో తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రం నిమ్డిహ్ సమీపంలోని తిలైతాండ్‌కు వారంతా వెళ్తున్నారని వివరించారు. అతి వేగంతోపాటు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ప్రమాద వార్త తెలియగానే వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కొన్ని గంటల క్రితమే వీరంతా వివాహ వేడుకల్లో పాల్గొని.. సందడి చేశారని.. పెళ్లికి వచ్చిన బంధువులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వీరు బయలుదేరిన కొన్ని గంటలకే మృతిచెందారని తెలుసుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# యోగాతో... ఆరోగ్యమే మహా భాగ్యం

**హైదరాబాద్,జూన్20(తెలుగు - వెలుగు):**

ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు పెద్దలు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో సుఖం, సంతోషం, సమృద్ధి సాధ్యం. దీనికి ఆర్థిక ఆరోగ్యమూ ఎంతో ముఖ్యం. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ప్రపంచమంతా ఏటా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. యోగాలో ఒక ఆసనాన్ని సాధన చేయాలంటే ఎంతో శ్రద్ధ, క్రమశిక్షణ అవసరం. ఒక్క రోజు సాధనతో పరిపూర్ణత రాదు. ఇది నిరంతర అభ్యాసం. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలంలో గణనీయమైన ఆరోగ్యాన్ని సృష్టించవచ్చు. యోగా సాధనలో మనసు, శరీరం సమతుల్యంగా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం సాధ్యం.యోగాలో ఒక ఆసనాన్ని పరిపూర్ణంగా చేయాలంటే ఓపిక అవసరం. ఒక్క రోజులోనే శరీరం ఆ ఆసనానికి అనువుగా మారదు. మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు యోగా, ధ్యానం ఎంతో తోడ్పడతాయి. కష్టమైన ఆసనాల్ని వేసినప్పుడు వచ్చిన సంతృప్తి, మనల్ని ధైర్యవంతులుగా మారుస్తుంది. అదే విధంగా మన మీద మనకు విశ్వాసం అవసరం. యోగా ఒత్తిడిని తగ్గించడంలో సాయం చేస్తుంది. ప్రాణాయామం, ధ్యానం వంటివి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆర్థిక జీవితంలోనూ ఒత్తిడిని ఎదుర్కోవడం కీలకం. ఈ సమయంలో ప్రశాంతంగా ఆసనాలు వేయడం అవసరం.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

## కౌలు రైతులను ముంచుతున్న విధానాలు

**ఏలూరు,జూన్20(తెలుగు - వెలుగు):**

దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని కౌలు రైతు సంఘ నేతలు అన్నారు. బడా కంపెనీలకు లాభం చేకూర్చేందుకు వ్యవసాయ భూములు లాక్కుని రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 కౌలు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో భూతాపం పెరిగిపోయి వాతావరణ సమతుల్యం దెబ్బతిన్నదన్నారు. వ్యవసాయరంగంపై అధ్యయనం చేసేందుకు 52 కమిషన్లు వేశారని, ఒక్క కమిటీ సిఫారసు కూడా అమలు చేయలేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల కారణంగా దేశంలో వ్యవసాయ రంగం కుదేలైందన్నారు. స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులను కూడా దిగుమతి చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో దేశంలోనూ, రాష్ట్రంలోనూ కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయని వివరించారు. చంద్రబాబు హయాంలో నీటి తీరువా వసూలు చేసే పద్ధతి ప్రవేశపెట్టారని అన్నారు. తెలిపారు. విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడం, మార్కెట్ నియంత్రణ లేకపోవడం వంటివి ఆయన హయాంలోనే చోటు చేసుకున్నాయన్నారు.

# కార్పోరేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ ఏదీ ?

**ఏలూరు,జూన్20(తెలుగు - వెలుగు):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రభుత్వరంగం నిర్వీర్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనార్టీలకు ప్రయివేటురంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని,కార్పొరేట్ కాలేజీల్లో, స్కూళ్లలో ఫీజుల నియంత్రణ ఉండాలని డిమాండ్ చేశారు. సహజ వాయువుల వెలికితీతతో సారవంతమైన భూములు నాశనం కావడమే కాకుండా పర్యా వరణానికి పెనుముప్పు వాటిల్లుతుందన్నారు. జిల్లాలోని అండలూరు, కృష్ణా జిల్లా మోదుగుమూడి, కొమరల్లపూడి తీరప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. దీనివల్ల ఉత్పన్నమయ్యే మిథేన్ భూతాపాన్ని పెంచుతుందని, అణుధార్మిక రాడన్ వాయువు వెలువడి వాయుకాలుష్యం ఏర్పడుతుందని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారని తెలిపారు.

# మిర్చి కన్నా పత్తి సాగే బెటర్

## పత్తివైపు అధిక రైతుల మొగ్గు

**ఆదిలాబాద్,జూన్20(తెలుగు - వెలుగు):**

అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమారుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. మిరప పంట సాగు చేసినా అందుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మొదట తీసిన పంటే పూర్తి స్థాయిలో అమ్మకపోగా.. కనీసం మరో రెండు దఫాలుగా తీయాల్సిన పంట చేలోనే ఉండిపోయింది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపోవడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుఉడ పత్తి ద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

# పాఠశాల స్థాయిలోనే యోగాకు ప్రణాళిక రావాలి

## పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభ్యం

## ఆరోగ్యకరమైన సమాజానికి ఇది ఎంతో అవసరం

**న్యూఢిల్లీ,జూన్20(తెలుగు - వెలుగు):**

ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలస్థాయి నుంచే యోగాను అలవాటు చేయాలన్న డిమాండ్ ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పుడిప్పుడే దీనిని ఓ క్లాస్‌గా గుర్తించి అలవాటు చేస్తున్నారు. సరస్వతీ శిశు మందిర్ లాంటి వాటిలో ఇది తప్పనిసరిగా ఉంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు ముందుకు రావాల్సి ఉంది. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యా యులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమి స్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలి. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇవ్వాలి.. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలి. యోగాకు ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని సూచిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న డిమాండ్లు ఉన్నాయి. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడు కోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరువే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.

# విశాఖ తీరంలో యోగోత్సవం

## నేడు ప్రధాని మోడీ సమక్షంలో అంతర్జాతీయ యోగా

## 6 కిలోమీటర్ల పొడవున యోగా విన్యాసాలకు ఏర్పాట్లు

## సుమారు పది వేల మంది పోలీసుల మోహరింపు

**విశాఖపట్టణం,జూన్20 (తెలుగు - వెలుగు):**

ఈ నెల 21న విశాఖ వేదికగా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణకు రంగం సిద్ధం అయ్యింది. ప్రధాని మోడీ ఈ వేడుకలకు హాజరు కానుండడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. దాదాపు 5 లక్షల మందితో గిన్నిస్‌బుక్ రికార్డు నెలకొల్పేలా ఏర్పాట్లు చేశారు. అందుకే అంతర్జాతీయ యోగా సందర్భంగా ప్రభుత్వం విపరీత ప్రచారం చేస్తోంది. 26 కిలోమీటర్ల మేర సాగే ఈ వేడుకలకు సుమారు ఎనిమిది వేల బస్సుల్లో జన సమీకరణకు పూనుకుంటోంది. ఇప్పటికే ఈ యోగాంధ్ర కోసం విశాఖ సాగర తీరం మెత్తాన్ని భద్రతా కారణాల రీత్యా మూసి వేశారు. అత్యంత అట్టహాసం, ఆర్భాటంతో యోగా డేను నిర్వహించి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. టిడిపి, బిజెపి, జనసేన రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది తర్వాత యోగా పేరుతో విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ భారీ యోగా డేకు భారీగా ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరం మీదుగా ప్రయాణాలు సాగించాలనుకునేవారు, రోజువారీ పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే కార్మికులు చాలా మంది తమ ప్రయాణాలను గురువారం మానుకున్నారు. శనివారం ఐదు లక్షల మంది నగరానికి ఒకేసారి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఊహించుకుంటేనే భయంగా ఉందని అంటున్నారు. విఐపిలు ఆశీనులయ్యే కాళీమాత టెంపుల్ నుంచి పార్క్ హోటల్ వరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. జనం యోగా చేసే ప్రాంతాల్లో టాయిలెట్లు, మంచినీరు, ఆహార ఏర్పాట్లను చేశారు. యోగాంధ్ర పేరుతో ఏర్పాట్లు, పది వేల మందితో పోలీస్ బలగాల మోహరింపు తదితరాలతో పరిపాలన అంతా సాగర తీరానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం చేసింది. ట్రాఫిక్ డైవర్షన్ చేసి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఐఎన్ఎస్ డేగాకు చేరుకోనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాయంత్రం ఆరు గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. తూర్పునౌకాదళం గెస్ట్‌హౌస్‌లో ప్రధాని బస చేస్తారు. 21న ఉదయం 6.25 గంటలకు ప్రధానిని చంద్రబాబు రిసీవ్ చేసుకుంటారు. ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకూ బీచ్‌రోడ్డులో జరిగే యోగా డే వేడుకల్లో అంతా పాల్గొంటారు. విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు యోగా వాక్‌థాన్ నిర్వహించారు. ఇందులో మంత్రులు డోలా వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. విశాఖ వేదికగా ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని మంత్రులు కోరారు. స్పెషల్ సిఎస్ ఎమ్‌టి.కృష్ణబాబు మాట్లాడుతూ.. మూడు దశల్లో యోగాపై పోటీలు నిర్వహించామని, 25 లక్షల మందికి సర్టిఫికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 126 మంది విజేతలుగా నిలిచారని, వారంతా ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు ప్రధాన వేదికలో యోగాసనాలు వేస్తారని పేర్కొన్నారు.

# మన నేరెళ్లను మనమే మరిచామా?

## మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్

## ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు

**వరంగల్,జూన్20( తెలుగు - వెలుగు):**

మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. అయితే 19న పెద్దగా ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. స్మరించుకోలేదు. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడ యినందుకు... భారతీయుడై నందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగయ్య స్వరాన్ని అనుకరించడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్నది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదా క్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రీని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్ట్రాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.

# ప్రైవేట్ స్కూళ్లో విద్యా వ్యాపారం

## తడిసి మోపెడవుతున్న చదువు భారం

**నిజామాబాద్,జూన్20 (తెలుగు - వెలుగు):**

ప్రైవేటు పాఠశాలల తీరుపై విద్యాశాఖ అధికారుల్లో పూర్తిగా నిర్లక్ష్యం కనిపిస్తోంది. కనీస వసతులు కరవైనా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అనుమతులు సహా ఇతర వ్యవహారాల్లోనూ పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కమిషన్లతో వ్యాపారం .. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా పుస్తక విక్రయ దుకాణాలతో ముందస్తు ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నాయి. కొన్ని ప్రైవేటు బడుల్లో ఫీజులుం కొనసాగుతోంది. ఫీజుల విషయంలో ఇప్పటికే విద్యార్థి సంఘాలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. వాటి నియంత్రణ దిశగా కనీస చర్యలకు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. బడి ఆవరణలో ఎట్టిపరిస్థితుల్లో విద్యను వ్యాపారం చేసేలా పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయిం చవద్దనే నిబంధనను ఉల్లంఘిస్తున్నా..చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నా నాణ్యమైన విద్య ముసుగులో అక్రమా ర్జనకు కొన్ని పాఠశాలలు తెరతీస్తు న్నాయి. బడుల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తులను విక్రయించవద్దని.. ప్రభుత్వం, న్యాయ స్థానం ఆదేశించినా జిల్లాలో ఆ వ్యవహారం బాహాటంగానే సాగుతోంది. కాసుల కక్కుర్తితో బడిలో వ్యాపారం నడుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారు చెప్పిన ఫీజును కాదనలేక.. పుస్తకాలను మరో చోట కొనలేక నానాతంటాలు పడుతున్నారు. ఎల్‌కేజీ విద్యార్థి పుస్తకాలకే రెండువేల వరకు ఖర్చవుతోంది. ఇక కెజీ పెరిగిన కొద్దీ రకరకాల పుస్తకాలు కావాలంటే జేబు గుల్లకాక తప్పడంలేదు. వీటికితోడుగా రాత కోసం మరో 10 నోటు పుస్తకాలను కొనాల్సిందే. బడికి బస్సులోనే పంపాలి. ఇందుకోసం నెలకు రవాణా రుసుం కట్టాలి. పుస్తకాలకు డ్రెస్‌లకు మరో రెండు వేలు, బెల్టు, బ్యాగు, బూట్లు ఇతర నోటు పుస్తకాలకు మరో మూడువేలు వసూల చేస్తున్నారు. పిల్లలుఫలానా షాపులోనే ఇవన్నీ కొనే విధంగా రహస్య ఒప్పందాలు కొందరు కుదుర్చుకున్నట్లు సమాచారం. పుస్తక దుకాణాల వారే అధికంగా అన్ని పాఠశాలలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఒక్కో పాఠశాల నుంచి సుమారు 400 నుంచి 1200 మంది పిల్లలు ఉంటున్నారు. ఇలా వారి సంఖ్యను బట్టి బడులకు కమిషన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. పిల్లలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలన్నీ అక్కడే కొనాలే నిబంధనను పెడుతున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వారి చెప్పిన ధరలకే తీసుకోవాల్సి వస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాసంస్థలు కోట్ల రూపాయల్లో లావాదేవీలు చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఒక్కో బడిలో ఒక్కో విధమైన ధరల్ని నిర్ణయించారు. తరగతుల వారీగా పాఠ్యపుస్తకాలతోపాటుగా నోటు పుస్తకాలను అమ్ముతున్నారు. ఏ ఒక్కటి తీసుకోకున్నా ఒప్పుకోవడం లేదు. పట్టణంలో ఒకటి రెండు బడులకు మినహాయిస్తే ఏ ఒక్క చోట విద్యార్థులు ఆడుకునేందుకు మైదానాలు లేవు. పైగా విద్యార్థులకు క్రీడల కోసం కొన్ని చోట్ల ప్రత్యేక ఫీజు వసూలు చేస్తున్నారు. మైదానం సంగతేంటని.. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారంలో ఒక రోజు పట్టణశివారులో ఉన్న మైదానానికి పిల్లలను బస్సులో తీసుకెళ్తామనే సమాధానాలు వినిపిస్తున్నాయి.

# నల్లటి బ్యాండ్లతో బరిలోకి దిగిన టీమిండియా క్రికెటర్లు

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభమైంది. ఇరు జట్ల మధ్య శుక్రవారం (జూన్ 20)న ప్రారంభమైన మొదటి టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లాండ్, భారత్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి మ్యాచ్ లీడ్స్‌లోని చారిత్రాత్మక హెడింగ్లీ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో యంగ్ ప్లేయర్ సుదర్శన్ తన టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టగా, మరో సీనియర్ ప్లేయర్ కరుణ్ నాయర్ కూడా 8 సంవత్సరాల తర్వాత ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌లో, రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి చేతి బ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించడానికి రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్‌లు ధరించారు. జాతీయ గీతానికి ముందు రెండు జట్లు రెండు నిమిషాల మౌనం పాటించాయి. జూన్ 12న, అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం %ూ×%171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 270 మందికి పైగా మరణించారు.జూన్ 12న మధ్యాహ్నం 1:38 గంటలకు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ఈ విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ప్రయాణీకులలో 169 మంది భారతీయులు, బ్రిటన్, పోర్చుగల్ మరియు కెనడా పౌరులు ఉన్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 270 మందికి పైగా ఈ ఘోర ప్రమాదంలో మరణించారు. దీనికి సంతాప సూచకంగానే ఇరు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్లు ధరించి మైదానంలోకి దిగారు.





## జట్టులో నితీష్‌కు దక్కని చోటు

జట్టులోకి శార్దూల్ ఠాకూర్.. సాయి సుదర్శన్‌కూ అవకాశం ఇంగ్లాండ్‌తో భారత్ తొలి టెస్టు షురూ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్  భారత్– ఇంగ్లాండ్ మధ్య హెడింగ్లీ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం అయ్యింది. ఈ మ్యాచ్?లో టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ తొలుత బ్యాటింగ్?కు దిగనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత భారత్ ఆడుతున్న తొలి మ్యాచ్ కావడం వల్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్?లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి నిరాశే మిగిలింది.ఎన్నో ఆశలతో ఇంగ్లాండ్?కు పయణమైన నితీశ్?కు తొలి మ్యాచ్?లో చోటు దక్కలేదు. ఆల్?రౌండర్ కోటాలో నితీశ్?కు బదులుగా మేనేజ్?మెంట్ శార్దూల్ ఠాకూర్?ను ఎంపిక చేసింది. అయితే ఈ సిరీస్?లో ఇది మినహా ఇంకా నాలుగు మ్యాచ్?లు ఉన్నాయి. తదుపరి మ్యాచ్?ల్లోనైనా నితీశ్ చోటు దక్కించుకోవాని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కాగా, గతేడాది నవంబర్?లో బోర్డర్– గావస్కర్ ట్రోఫీతో నితీశ్ టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. ఈ సిరీస్?లో పూర్తిగా ఐదు మ్యాచ్?లు ఆడాడు. కెరీర్?లో తొలి సీజన్, అదీనూ ఆసీస్ గడ్డపై ఆడినప్పటికీ నితీశ్ ఆకట్టుకున్నాడు. 9 ఇన్నింగ్స్?లో 37 సగటుతో 298 పరుగులు చేశాడు. ఇందులో ఓ సూపర్ సెంచరీ ఉంది. కాగా, రీసెంట్?గా ముగిసిన ఐపీఎల్?లో అదరగొట్టిన యంగ్ ప్లేయర్ సాయి సుదర్శన్ ఈ మ్యాచ్?తో టెస్టు అరంగేట్రం చేశాడు. 23ఏళ్ల లెఫ్ట్ హ్యాండర్ 2023లో వన్డే, 2024లో టీ20ల్లో ఎంట్రీ ఇవ్వగా టెస్టుల్లో తాజాగా అడుగుపెట్టాడు. ఈ మ్యాచ్?లో సుదర్శన్ మూడో స్థానంలో బ్యాటింగ్?కు దిగే ఛాన్స్ ఉంది. మరోవైపు, దాదాపు 8ఏళ్ల తర్వాత కరుణ్ నాయర్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ప్రాక్టీస్ సెషన్లలో కోచ్ గౌతం గంభీర్ అతనితో మాట్లాడి పిచ్ స్వభావంపై టెక్నిక్‌పై కొన్ని సూచనలు చేశాడు. సాయి సుధర్సన్ పిచ్‌ను చూసి, ప్రార్థన చేసి, ఫిస్ట్ పంప్ చేసిన సంగతి వైరల్ అయింది. అప్పుడే ఫస్ట్ టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడనే విషయం ఖరారు అయ్యింది. ఇప్పుడు ఏకంగా అధికారిక ప్రకటన వచ్చేసింది. సాయి సుధర్సన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తుండగా కరణ్ నాయర్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సాయి సుదర్శన కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా, ఫస్ట్–క్లాస్ క్రికెట్‌లో కూడా మంచి ఫార్మ్ కనబరిచాడు. అతను 29 ఫస్ట్–క్లాస్ మ్యాచ్‌ల్లో 1957 పరుగులు సాధించాడు. ఓపెనర్‌గా 33 ఇన్నింగ్స్‌ల్లో సగటు 42.33, మూడవ స్థానంలో 8 ఇన్నింగ్స్‌ల్లో సగటు 34.88, ఆరవ స్థానంలో 6 ఇన్నింగ్స్‌ల్లో సగటు 45.33తో పరుగులు సాధించాడు.ఇంగ్లాండ్‌లో సర్రే కౌంటీ క్రికెట్ క్లబ్‌తో కొన్ని మ్యాచ్‌లు ఆడిన అనుభవం కూడా సాయికి ఉంది. అతను 7 మ్యాచ్‌లు ఆడి, ఇంగ్లీష్ పరిస్థితులను అర్థం చేసుకున్నాడు. ఇది ఈ టెస్ట్ మ్యాచ్‌లో అతనికి చాలా ఉపయోగపడుతుందని టీమిండియా భావిస్తోంది.   బెన్ స్టోక్స్(కెప్టెన్), జామీ స్మిత్(వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సే, జోష్ టంగ్, షోయబ్ బషీర్

## ఇంగ్లాండ్?లో టెస్టు సిరీస్ నెగ్గడమే అతి పెద్ద విజయం

### టీమ్ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్

ఐపీఎల్ ట్రోఫీ నెగ్గడం, ఇంగ్లాండ్?లో సిరీస్ దక్కించుకోవడం రెండింట్లో నీకు ఏది ముఖ్యమని ప్రెస్?మీట్?లో అడగ్గా, గిల్ ఒక్క సెకన్ ఆలోచించకుండానే రిప్లై ఇచ్చాడు. 'ఐపీఎల్ ట్రోఫీ కంటే ఇంగ్లాండ్?లో టెస్టు సిరీస్ నెగ్గడమే అతి పెద్ద విజయం. కెప్టెన్?గా ఇంగ్లాండ్?లో జట్టుకు నాయకత్వం వహించే అవకాశం లభించడం చాలా అరుదు. మనం ఉత్తమమైన ప్లేయరైతే రెండు మాడుసార్లు ఈ ఛాన్స్ దక్కొచ్చేమో. కానీ, ఐపీఎల్ ప్రతి ఏడాది వస్తుంటుంది. ట్రోఫీ సాధించడం కోసం ప్రతీ సంవత్సరం ఛాన్స్ ఉంటుంది. కానీ, %ూజుచీూ% (సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో టెస్టు సిరీస్ సిరీస్ దక్కించుకోవడం నిజంగా అతి పెద్ద విషయం' అని గిల్ రిప్లై ఇచ్చాడు.అలాగే తమ జట్టుపై ఉన్న సందేహాలను కూడా గిల్ సమర్థంగా తిప్పికొట్టాడు. 'టీమ్ఇండియాకు నాయకత్వం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఇక విరాట్ భాయ్? నాలుగో స్థానంలో బ్యాటింగ్ కోసం కోచ్ గంభీర్ భాయ్?తో చర్చించాను. సెంకడ్ డౌన్?లో నేనే బ్యాటింగ్?కు వస్తా. కెప్టెన్సీ గురించి ఎక్కువగా ఆలోచించి ఒత్తిడిలో పడడం నాకు ఇష్టం లేదు. ఈ సిరీస్?లో ఉత్తమ బ్యాటర్?గా నిలవాలని అనుకుంటున్నా. గత ఫలితాలను పెద్దగా పట్టించుకోం. పూర్తి స్థాయిలో బరిలోకి దిగుతాం. మా ఆటతీరుపై అవగాహన రావాలంటే ఆగస్టు దాకా వేచి ఉండండి' అని గిల్ పేర్కొన్నాడు. కాగా, ఈ సిరీస్?లో భారత్ ఐదు టెస్టు ఆడనుంది. ఇందులో భాగంగా తొలి మ్యాచ్ శుక్రవారం ప్రారంభం అవుతుంది. ప్రతి మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం కానుంది. సోనీ స్పోర్ట్స్ 5 ఛానెల్?, సోనీ లివ్, జియోస్టార్?లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉండనుంది.





## ధోనీ రికార్డు పై కన్నేసిన పంత్..!!

ఇంగ్లాండ్‌లో రిషబ్ పంత్ ఒక ప్రత్యేకమైన రికార్డును నెలకొల్పే అవకాశం ఉంది. ఒకవేళ అది జరిగితే, మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును పంత్ అధిగమిస్తాడు. ప్రస్తుత సిరీస్‌లో రిషబ్ పంత్‌కు 267 పరుగులు చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా, జట్టులో కీలక స్థానంలో ఉన్నాడు. అయితే, పంత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంది. ఒకవేళ అతనికి 289 పరుగులు చేసే అవకాశం వస్తే, అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో 800 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు.భారత క్రికెట్ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడం పంత్‌కు చాలా ముఖ్యం. అయితే, గత కొన్ని మ్యాచ్‌లలో అతను ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీంతో జట్టు యాజమాన్యం అతనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి భారత జట్టు ఇంగ్లాండ్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది కాబట్టి, రిషబ్ పంత్ ఈ విజయాలు సాధించే అవకాశం ఉంది.ఈసారి భారత జట్టులో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ లేరు. అందువల్ల, రిషబ్ పంత్ అదనపు బాధ్యతను తీసుకోవాల్సి వస్తోంది. అతను నిలబడి జట్టు స్కోరును పెంచాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రిషబ్ పంత్ బాధ్యతాయుతంగా ఆడతాడా లేదా అనే అంచనా అభిమానుల్లో ఉంది.ఈ సందర్భంగా ఒక అభిమాని స్పందిస్తూ.. "భారత జట్టును ఓటమి పాలు చేయకూడదు. రిషబ్ పంత్‌కు తగిన ప్రోత్సాహం ఇవ్వండి" అని కోరాడు.మొత్తానికి రిషబ్ పంత్ రాబోయే మ్యాచ్‌లలో ఎలా రాణిస్తాడో వేచి చూడాలి.




# అల్లు అర్జున్, అట్లీ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్

## యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ఫిక్స్ అయినట్లు టాక్

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా వస్తున్నా సంగతి తెలిసిందే. బన్నీ కెరీర్ లో 22వ సినిమాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటి నుండే అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. కోలీవుడ్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్స్ లో ఒకటైన సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్ పై ఈ సినిమాను నిర్మిస్తోంది. దీపికా పాడుకొనే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు.కాగా ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు అనే క్యూరియాసిటీ నెలకొంది. అనిరుధ్, సాయి అబ్యాంకర్ వీరి ఇద్దరు పేర్లు గత కొన్ని నెలలుగా వినిపిస్తున్నాయి. కానీ ఎవరిని లాక్ చేయలేదు మేకర్స్. ఇప్పుడు అందుతున్న విస్వసనీయ సమాచారం ప్రకారం అల్లు అర్జున్, అట్లీ సినిమాకు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ను ఫిక్స్ చేసారని తెలిసింది. త్వరలోనే ఈ విషయాన్నీ అధికారకంగా ప్రకటించ బోతున్నారట మేకర్స్. కోలీవుడ్ లో ఇప్పుడు సాయి సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటికే సూర్య నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం కరుప్పు తో పాటు లోకేష్ కనగరాజ్ నిర్మిస్తున్న బెంజ్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ సినిమాలకు మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పుడు అల్లుఅర్జున్ ? అట్లీ కాంబోకు కు కూడా ఈ యువ సంచలం మ్యూజిక్ ఇస్తుండడం మనోడి క్రేజ్ ఎలా ఉందొ తెలుస్తోంది.




# నాని హిట్-3 సినిమాకు చిక్కులు


## కథను కాపీ కొట్టారంటూ కోర్టుకెక్కిన రచయిత

నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్-3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్-1, హిట్-2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్-3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్-3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్-3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.

# 8 వసంతాలు...కొత్త ప్రయత్నం

అగ్ర నిర్మాణ సంస్థలు అప్పుడప్పుడూ కొత్తతరంతో... పరిమిత వ్యయంతో కూడిన సినిమాలు కూడా నిర్మిస్తుంటాయి. అలా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి వచ్చిన చిత్రమే... '8 వసంతాలు'. పలువురు కొత్తతరం నటులు కలిసి నటించిన ఈ చిత్రం శుక్రవారం పరేక్షకుల ముందుకు వచ్చింద. ఓ ప్రేమజంట జీవితంలోని 8 వసంతాల కథ ఇది. శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్‌కుమార్) అనే యువతి ఓ రచయిత. ఊటీలో ఉంటూ తన టీనేజ్‌లోనే ఓ పుస్తకం రాస్తుంది. దాంతో ఎంతోమంది అభిమానుల్ని సొంతం చేసుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్‌లోనూ ఆమె ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రయాణాలు, రచనలు, మార్షల్ ఆర్ట్స్‌తో గడుపుతున్న ఆమె జీవితంలోకి వరుణ్ (హను రెడ్డి) వస్తాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మనసులు కలుస్తాయి. వరుణ్ తన మనసులోని మాటని చెబుతాడు. శుద్ధి కొంత సమయం కావాలని కోరుతుంది. అందుకు వరుణ్ కూడా అంగీకారం చెబుతాడు. అలా కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత శుద్ధి తన మనసులోని ప్రేమని వ్యక్తపరచాలని ఎంతో ఆత్రుతగా వరుణ్ దగ్గరికి వస్తుంది. మరి వరుణ్... ఆమె ప్రేమని స్వీకరించాడా? ఈ మధ్యలో వరుణ్ జీవితంలో ఏం జరిగింది? వరుణ్ విదేశాలకు వెళ్లిపోయిన తర్వాత ఆమె జీవితంలోకి వచ్చిన సంజయ్ (రవి దుగ్గిరాల) ఎవరు? శుద్ధి ఎనిమిది వసంతాల ప్రేమ ప్రయాణంలో ఎన్నో మలుపులు చోటుచేసుకున్నాయన్నది చిత్ర కథ. 8 వసంతాలు కవితాత్మకంగా సాగే ఓ ప్రేమకథ ఇది. తెరపైన కనిపించే ప్రతి ఫ్రేమ్... ప్రతి సంభాషణ భావుకతని నింపుకొని ఉంటాయి. విజువల్స్ వరకూ కట్టిపడేసినా... ఒక దశ దాటిన తర్వాత సంభాషణలే కృత్రిమంగా అనిపిస్తాయి. అవి సినిమాపై ఏమాత్రం ప్రభావం చూపించకపోగా, పాత్రలతో పనిగట్టుకొని పలికించినట్టుగా అనిపిస్తాయి. భావుకత గురించి ఎక్కువగా ఆలోచించిన దర్శకుడు... భావోద్వేగాల సంగతిని మరిచిపోయాడు. దాంతో కథ హృదయాల్ని తాకదు. కథనం నెమ్మదిస్తుంది. కొంతలో కొంత ప్రథమార్థం ఈ సినిమాకి బలం. వరుణ్, శుద్ధి కలవడం, ఆ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తిని పెంచుతాయి. అందంగా కనిపించిన హను రెడ్డి, అనంత మధ్య కెమిస్ట్రీ, హెషామ్ సంగీతం సినిమాని ఆకర్షణీయంగా మార్చేశాయి. అయితే విరామం తర్వాత సినిమా పూర్తిగా గాడి తప్పినట్లు అనిపించింది. ద్వితీయార్థంలోని ప్రేమకథలో ఏమాత్రం బలం లేకపోగా, చాలా సన్నివేశాలు మెలో డ్రామాని తలపిస్తాయి. సంజయ్ రాసిన రాణిమాలిని అనే వేశ్య కథని చదివి, అతనితో ప్రేమలో పడటం కానీ, ఆ ప్రేమని త్యాగం చేయాలనుకోవడం కానీ ఏమాత్రం సహజంగా అనిపించదు. ప్రథమార్థంలో శుద్ధి పాత్ర ఎంత బలంగా, ఎంత హుందాగా కనిపిస్తుందో... చివరికి వచ్చేసరికి ఆ పాత్ర తాలూకు ప్రభావం తగ్గిపోతుంది. అనంతిక సనిల్‌కుమార్ అందం, ఆమె నటన ఈ సినిమాకి ప్రత్యేకం. ఆమె స్క్రీన్ ప్రజెన్స్ ప్రేక్షకుల్ని కళ్లు తిప్పుకోనీయకుండా చేస్తుంది. హావభావాలు అద్భుతం అనిపిస్తాయి. లవర్‌బాయ్‌గా కనిపించిన హను రెడ్డి ప్రేమకథలకి తగ్గ హీరో అనిపిస్తాడు. అతని స్క్రీన్ ప్రజెన్స్ కూడా చాలా బాగుంది. భావోద్వేగాలతోనూ మెప్పిస్తాడు. మరో నటుడు రవి దుగ్గిరాల తన పాత్రకు న్యాయం చేశాడు.సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ముఖ్యంగా విశ్వనాథ్ రెడ్డి కెమెరా పనితనం అద్భుతం అనిపిస్తుంది. ఊటీ, కశ్మీర్ అందాల్ని ఆయన తన కెమెరాతో చూపించిన తీరు మణిరత్నం సినిమాల్ని గుర్తు చేస్తుంది. హెషామ్ సంగీతం మరో హైలైట్. దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కవితాత్మక స్పర్శతో కథని చెప్పాలనుకోవడం మెచ్చుకోదగ్గ ప్రయత్నమే.




# శేఖర్ కమ్ములకు పరీక్ష పెట్టిన కుబేర

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన తొలి మల్టీస్టారర్, పాన్ ఇండియా మూవీ 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల సైతం నిర్మాణ భాగస్వామి. నాగార్జున, ధనుష్, రశ్మికా మందణ్ణ కీలక పాత్రలు పోషించిన 'కుబేర' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఉన్నవారికి, లేనివారికి మధ్య వ్యత్యాసం నానాటికి పెరిగిపోతోంది తప్పితే తగ్గడం లేదు. ధనవంతులు మరీ ధనవంతులు అవుతుంటే, బీదవారు ప్రభుత్వాల సబ్సిడీలతో జీవితాల్ని వెళ్ళబుచ్చుతున్నారు. ఈ సబ్సిడీలు రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చే తాయిలాలు మాదిరిగా అయిపోయాయి. ప్రభుత్వాధీనంలో ఉండాల్సిన ప్రధాన రంగాలు సైతం నిదానంగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. వాటి ద్వారా కోటాను కోట్లు సంపాదిస్తున్న ఆ కంపెనీలే ప్రభుత్వాలను ఆటాడిస్తున్నాయి. అలాంటి ఓ కార్పొరేట్ టైకూన్ కథే 'కుబేర'. దేశంలోనే అత్యంత ధనికుడైన నీరజ్ మిత్ర (జిమ్ సార్బ్) కు వరల్డ్ రిచెస్ట్ పర్సన్ గా నిలవాలనే కోరిక. దాంతో కేంద్ర మంత్రి సిద్ధప్ప (హరీశ్ పేరడి)తో డీల్ కుదుర్చుకుని లక్షల కోట్ల లంచం ఇచ్చి బంగాళఖాతంలోని ఆయిల్ డిగ్గింగ్ ఏరియాను తన వశం చేసుకుంటాడు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన లంచంలో సగం వైట్ లో, సగం బ్లాక్ లో ఇవ్వాల్సి వస్తుంది. దాంతో నిజాయితీతో నడుచుకుని జైలు పాలైన సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్ దీపక్ రాజ్ (నాగార్జున) సాయం తీసుకుంటాడు. అతన్ని జైలు నుండి బయటకు తీసుకొచ్చి... ఈ డీల్ ను ఫుల్ ఫిల్ చేసే పనిని అప్పగిస్తాడు. రంగంలోకి దిగిన దీపక్... నలుగురు బిచ్చగాళ్ళను ఎంచుకుని వారి ద్వారా కథ నడుపుతాడు. అలా వీరు ఎంచుకున్న దేవా (ధనుష్) అనే బిచ్చగాడి కారణంగా పరిస్థితులు చేజారిపోతాయి. ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నీరజ్ ఇవ్వాల్సిన లక్షల కోట్ల లంచం ముట్ట చెప్పగలిగాడా? వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కావాలనుకున్న నీరజ్ కోరిక నెరవేరిందా? తిరుపతిలో బిచ్చగాడిగా ఉన్న దేవా... ప్రభుత్వాలను శాసించగలిగే కార్పొరేట్ టైకూన్ జీవితాన్ని ఎలా అల్లకల్లోలం చేశాడు? అనేది 'కుబేర' కథ.రాజకీయ నాయకులకు బినామీలు ఉన్నట్టే... కార్పొరేట్ సంస్థలు బినామీలతో షెల్ కంపెనీస్ నిర్వహిస్తుంటాయి. వాటి ద్వారా కోటానుకోట్ల ట్రాన్సాక్షన్స్ చేస్తుంటాయి. ఒకవేళ అవినీతి నిరోధక శాఖ వంటి వారు వీరిని టచ్ చేసినా... చేతికి మట్టి అంటకుండా హాయిగా దులిపేసుకుంటారు. అనామకుల పేర్లతో దందాను సజావుగా నడిపేస్తుంటారు. ఇందులో ఆ అనామకులు నలుగురు బిచ్చగాళ్ళు! అదే ఈ కథలోని కొత్తదనం. దాంతో ఇది కోట్లకు పడగలెత్తిన ఓ మల్టీ మిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథగా మారిపోయింది. వీరిద్దరి మధ్యలో కథను నడిపేది ఓ సస్పెండెడ్ సీబీఐ ఆఫీసర్!! ఇలాంటి ఓ కథను మూడు గంటల సినిమాగా తీసి... ప్రేక్షకులను మెప్పించడం అనేది చాలా కష్టసాధ్యం. దర్శకుడిగా పాతికేళ్ళ అనుభవం ఉన్న శేఖర్ కమ్ముల వల్ల కూడా అది కాలేదు. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోలు బిచ్చగాడి పాత్రలు చేయడానికి పోటీ పడుతున్నట్టుగా ఉంది. సినిమా మొత్తం కాకపోయినా.. కొన్ని సన్నివేశాలలో అయినా ఇలా డీ గ్లామర్ గా కనిపించడం జరుగుతోంది. ఇందులోనూ మల్టీమిలియనీర్ అయిన విలన్ తన డబ్బుల్ని కాపాడుకోవడానికి అలాంటి పనే చేస్తాడు. ధనుష్ బిచ్చగాడి పాత్రలో ఒదిగిపోయాడు. అతని నటనను వంక పెట్టడానికి లేదు. నిజానికి ఇందులో ధనుష్ కంటే నాగార్జున పాత్రకే నిడివి ఎక్కువ. అతని క్యారెక్టరే 360 డిగ్రీస్ ఉంది. తీవ్ర మానసిక సంఘర్షణకు లోనయ్యే ఆ పాత్రను నాగ్ బాగానే చేశాడు. అయితే ఆ క్యారెక్టర్ కు సినిమాటిక్ ముగింపు ఇవ్వడంతో తేలిపోయింది. ఇక రశ్మిక మందణ్ణ పాత్రను చూస్తుంటే 'చూడాలని ఉంది'లో సౌందర్య గుర్తొస్తుంది. ఆమె ప్రమేయం లేకుండానే పలు సంఘటనల్లో ఇరుక్కుపోతుంది. ఈ సినిమా చేయడం కూడా అలాంటిదే అనిపిస్తోంది. నటీనటుల్లో చెప్పుకోవాల్సిన మరో వ్యక్తి జిమ్ సార్బ్. కార్పొరేట్ టైకూన్ గా అదరగొట్టేశాడు. మిగిలిన వారూ సందర్భోచితంగా నటించారు. నాగ్ భార్య పాత్రను సునయన చేసింది. అయితే ఎంచుకున్న కథలో దమ్ములేకపోవడం, దాన్ని సరిగా తెర మీద ప్రెజెంట్ చేయక పోవడంతో ప్రేక్షకులు నిరాశకు గురికాకతప్పదు. సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని కథను రాసుకుని శేఖర్ కమ్ముల తప్పుచేశారనిపిస్తుంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana Cell: 9705043131, 9948462690